# ప్రశాంతంగా నిద్రపోయా

### ఎగ్జిట్ పోల్స్ తిప్పితిప్పి చెబుతున్నాయి

### అసలు ఫలితాలు మాకు అనుకూలంగా ఉంటాయి

### మంత్రి కెటిఆర్ ట్వీట్



**హైదరాబాద్,డిసెంబర్1 :** చాలా కాలం తర్వాత రాత్రి కంటి నిండా నిద్రపోయానని తెలంగాణ మంత్రి కెటిఆర్ అన్నారు. ఈమేరకు కెటిఆర్ ట్వీట్ చేశారు. ' ఎగ్జిట్‌పోల్స్ ఫలితాల్లో అతిశయోక్తులు ఉన్నాయి. అసలైన ఫలితాలు మాకు శుభవార్తలు చెబుతాయి ' అని కెటిఆర్ పేర్కొన్నారు. గురువారం పోలింగ్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ 88 సీట్లు వస్తాయని భావించామని.. వేర్వేరు కారణాల వల్ల 70కి పైగా స్థానాల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మంత్రి కేటీఆర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారన్న విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన ఒక ఆసక్తికర ట్వీట్ చేశారు. చాలా రోజుల తర్వాత ప్రశాంతంగా నిద్రపోయానని ట్విటర్ వేదికగా కేటీఆర్ వెల్లడించారు. ఆ తరువాత ఎగ్జిట్‌పోల్స్‌పై కూడా స్పందించారు. అయితే ఎగ్జిట్‌పోల్స్ అనంతరం ఆయన చెప్పిన మాటనే తిప్పి తిప్పి చెబుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి పొలిటికల్ హీట్‌ను పెంచవచ్చు కానీ ఎగ్జాక్ట్ పోల్స్ మాత్రం పక్కాగా శుభవార్తను అందజేస్తాయని పేర్కొన్నారు.నిన్న పోలింగ్ ముగియగానే కొన్ని సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశాయి. అధికార పార్టీ అయితే ఈ ఎగ్జిట్ పోల్స్‌ను నమ్మడం లేదు. మంత్రి కేటీఆర్ 70కి పైగా స్థానాల్లో అధికారంలోకి వస్తామని ఇప్పటికీ చాలా నమ్మకంగా చెబుతున్నామన్నారు. రియల్ పోల్ రిజల్ట్ డిసెంబర్ 3న వస్తుంది కాబట్టి కార్యకర్తలు ఎవరూ కంగారపడవద్దని సూచిస్తున్నారు. డిసెంబర్ 3 న తప్పని తేలితే ఎగ్జిట్ పోల్స్ చేసినవారు ప్రజలకి క్షమాపణ చెబుతారా అని మరీ ప్రశ్నిస్తున్నారు.

## తెలంగాణలో హంగ్ వచ్చే పరిస్థితి లేదు

### కేసీఆర్., కవితలవి దింపుడు కల్లం ఆశలు

### సీపీఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్1 :** తెలంగాణలో హంగ్ ప్రభుత్వం రాదని... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సీపీఐ నేత నారాయణ ధీమా వ్యక్తం చేశారు.టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని శాసనసభాపక్ష నేతగా కేసీఆర్ ఆహ్వానించే పరిస్థితి రానుందన్నారు. ప్రశ్నిస్తున్నాడని ఒక్కపుడు కేసీఆర్... రేవంత్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయించారని.. అదే రేవంత్ రెడ్డికి స్వాగతం పలకడానికి కేసీఆర్ రెడీగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ గెలుపుపై కేటీఆర్, కవితవి దింపుడు కల్లం ఆశలని ఆయన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీపీఐ నేత నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ పదేళ్ళ పాటు సుస్థిరమైన ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నడుపుతుందని తెలిపారు. కేసీఆర్ లాంటి నియంత కంటే.. ఐదేళ్ళల్లో ఐదుగురు ముఖ్యమంత్రులు మారినా పర్లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపుకు పోవాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలవబోతోందని... అహంభావం ఓడిపోతుందని వెల్లడించారు. ఐదుగురు ముఖ్యమంత్రులు మారినా మంచిదే కానీ.. ఒక్క ముఖ్యమంత్రి ఉంటేనే ప్రమాదకరమన్నారు. కొత్తగూడెంలో సీపీఐ విజయం సాధిస్తుందని నారాయణ ధీమా వ్యక్తం చేశారు.

## మైనర్ బాలికపై యువకుడి అత్యాచారం

### పోలీసులకు ఫిర్యాదుతో నిందితుడి అరెస్ట్



**హైదరాబాద్,డిసెంబర్1 :** తొమ్మిదేళ్ల బాలికపై సాయి(23) అనే యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కూతుర్ని అడగ్గా అసలు విషయం బయటకు వచ్చింది. విషయం తెలిసి బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజులు స్కూళ్లకి సెలవు ప్రకటించడంతో మైనర్ బాలిక ఇంట్లోనే ఉంటోంది. సాయి అనే యువకుడు పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు మైనర్ బాలిక తల్లితో చెప్పింది. తల్లిదండ్రులకు చెబితే చంపుతానని సాయి సదరు మైనర్ బాలికను బెదిరించినట్టుగా తెలుస్తోంది. అనంతరం పోలీసులకుతల్లిదండ్రులుఫిర్యాదు చేశారు. సాయిని అరెస్టు చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## జనగామలో నేనే గెలవబోతున్నా

### ఎవరికీ అనుమానాలు అక్కర్లేదు

### బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ధీమా



**జనగామ,డిసెంబర్1:**చాలా గౌరవప్రదంగా బీఆర్ఎస్ పార్టీ గెలవబోతున్నదని, ఇందులో ఎవరికి కించిత్ అనుమానం కూడా లేదని జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ధీమాగా చెప్పారు. ఓటర్లను ప్రతిపక్షాలు ప్రలోభ పెట్టాలని, బెదిరించాలని చూసినా విచక్షణతో ఓటేశారు. ప్రచారంలో భాగంగా నేను ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తానని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి మిత్రు లు వచ్చి నా కోసం పని చేశారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. 45 రోజులుగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా ఐక్యంగా పని చేశారు. ఎన్ని భేదాభిప్రాయాలు ఉన్నా పార్టీకి కట్టుబడి నిలబడ్డారు. ఐక్యంగా ఉండి జనగామలో బీఆర్ఎస్ ను గెలిపించుకోబోతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాత్రనక, పగలక పార్టీ కోసం పని చేసిన శ్రేణులకు శిరస్సు వంచి వందనం చేస్తున్నాను. ప్రణాళికబ ద్ధంగా ప్రచారం జరిగింది.131 గ్రామాలు,రెండుపట్టణాలు, 8 మండల కేంద్రాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారన్నారు. పట్టణంలో మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు అంతా నా వైపు ఏకపక్షంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీజేపీ తాడు బొంగరం లేని పార్టీ.. ఎన్నికల్లో చిల్లరగా ప్రవర్తించిందన్నారు. సీపీఎం నాయకులు గూండాల్లగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యలర్తలపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టాం.. చర్యలు తీసుకునేలా చూస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రాజయ్య, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జము, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, రైతుబంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, నిమ్మతి మహేందర్ రెడ్డి, పసుల ఏబెల్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారికి మున్సిపల్ సిబ్బంది వేధింపులు

**గుంటూరు,డిసెంబర్1 :** తెనాలిలో మున్సిపల్ సిబ్బంది వేధింపులతో ఓ మహిళ రోడ్డున పడింది. నాదెండ్ల లక్ష్మి అనే చిరు వ్యాపారి కుటుంబంపై మున్సిపల్ సిబ్బంది వేధింపులకు పాల్పడింది. గత పదేళ్లుగా లక్ష్మి రోడ్డు ప్రక్కన టిఫిన్ బండి నడుపుకుంటోంది. దాని మీదే జీవనోపాధి పొందుతోంది. తాజాగా బండి తీసేయాలని లక్ష్మిపై మున్సిపల్ సిబ్బంది ఒత్తిడి తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలో టిఫిన్ బండిని బలవంతంగా తొలగించేశారు. వైసీపీ నేతలు తాడిబోయిన రమేష్, తాడిబోయిన రఘురాంలు వేధిస్తున్నారని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. లక్ష్మి కుటుంబం రోడ్డుపై బైఠాయించి కన్నీటి పర్యాంతమైంది. గతంలో ఎప్పుడు ఇలాంటి వేధింపులు చూడలేదని వాపోయింది.

# సాగర్ నీటి విడుదల ఆపండి

- సాగర్ కెనాల్ వద్ద ఉద్రిక్తలు తొలగించాలి
- ఎపి ప్రభుత్వానికి కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ ఆదేశాలు




**నల్గొండ,డిసెంబర్1 :** నాగార్జున సాగర్ రైట్ కెనాల్‌కు తక్షణమే నీటి విడుదలను ఆపేయాలని కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమకు ఫిర్యాదు అందిందని తెలిపింది. అక్కడ ఉద్రిక్తతలు తేవద్దని ఎపికి సూచించింది. సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 15 టీఎంసీల నీటి విడుదలకు ఒప్పందం కుదిరింది. అక్టోబర్ 10 నుంచి 20వ తేదీ వరకు ఐదు టీఎంసీలు, జనవరి 8 నుంచి 18 వరకు ఐదు టీఎంసీలు,ఏప్రిల్ 8 నుంచి 24వ తేదీ వరకు ఐదు టీఎంసీలు వాడుకునే విధంగా ఇరు రాష్ట్రాలు ఒప్పందం చేసుకున్నాయి. 2014 నుంచి శ్రీశైలం డ్యాం ఏపీ ప్రభుత్వం ఆధీనంలో, నాగార్జునసాగర్ తెలంగాణ ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయని గుర్తుచేసింది. రెండు జలాశయాల్లో నీటి పంపిణీని కేఆర్ఎంబీ పర్యవేక్షిస్తున్నదని, రెండు జలాశయాల నిర్వహణ బాధ్యతలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అప్పగించేందుకు ఇప్పటికే ఇరు రాష్ట్రాలు సూత్రప్రాయంగా అంగీకరించాయని గుర్తుచేసిం ది. ఇందుకు ఆపరేషన్ ప్రొటోకాల్ రూపొందించే దిశగా చర్చ లు కొనసాగుతున్నాయని, అప్పటివరకు ప్రాజెక్టుల నిర్వహణపై యథాతథస్థితిని కొనసాగించాల్సి ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం గతంలో కూడా నాగార్జునసాగర్ డ్యామ్‌ను సైతం ఆక్రమించడానికి యత్నించిందని గుర్తుచేసింది. తాజాగా తెలంగాణ ఎన్నికల్లో నిమగ్నమై ఉండగా, ఇదే అదునుగా బుధవారం అర్ధరాత్రి 100 మంది సాయుధ పోలీసులను దింపి డ్యామ్‌ను అక్రమించేందుకు యత్నించిందని, 13వ గేట్ వద్ద ముళ్ల కంచెను ఏర్పాటు చేసిందని, అక్కడ ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసిందని తెలిపింది. ఇది అప్రజాస్వామికమని పేర్కొన్నది. కుడి కాలువ ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నదని మండిపడింది. దీనిపై కేఆర్ఎంబీ వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. దౌర్జన్యపూరితంగా ఏపీ చేపట్టిన నీటి తరలింపును ఆపాలని, డ్యామ్ ఆక్రమణను తొలగించి పూర్వపుస్థితిని పునరుద్ధరించి మొత్తం డ్యామ్ కంట్రోల్‌ను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలని విజ్ఞప్తి చేసింది. డ్యాంను కంట్రోల్‌లోకి తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు సహకరించడానికి ఈఎన్సీ హరిరాం, చీఫ్ ఇంజినీర్ ధర్మతోపాటు పలువురు సీనియర్ ఇంజినీర్లను డ్యామ్ వద్దకు పంపించింది.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

### విజయం తమదే అన్న భరోసాలో కెసిఆర్

### ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్‌లో ధీమా

### 3 వరకు అన్ని పార్టీల్లోనూ టెన్షన్



**హైదరాబాద్,డిసెంబర్1 :** ఓ వైపు బిఆర్ఎస్‌లో అధికారం తమదే అన్న ధీమా..మరోవపై ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్‌లో అధికారం తమదే అన్న భావన బలపడిన నేపథ్యంలో 3న ఎవరి భవితవ్యం ఏంటన్నది బయట పడనుంది. అయితే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రావడం ఖాయమన్న రీతిలో ఏర్పాట్లు చేసుకుంటోంది. సిఎం కెసిఆర్ మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. 4న కేబినేట్ భేటీకి ఆదేశించారు. విజయం మనదే అని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కూడా ఇదే ధీమాతో ఉంది. 3 వరకు అన్ని పార్టీలకు టెన్షన్ తప్పేలా లేదు. ఎవరు విజేతలో..ఎవరు పరాజితులో అన్న ఫలితం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఒక వైపు.. ఎగ్జిట్ పోల్స్.. మరోవైపు రూరల్ ప్రాంతాల్లో నమోదైన ఓటింగ్ శాతాన్ని బట్టి ఈసారి అధికారం తమదేనని కాంగ్రెస్ భావిస్తోంది. మరీ ఎవరు రాజు.. ఎవరు రాణినో తెలియాలంటే డిసెంబర్ 3 వరకు ఆగాల్సి ఉంది. ప్రజల నాడీ ఎటువైపు ఉందో.. కౌంటింగ్ ప్రారంభమైన 2, 3 గంటలకు తేలనుంది. ఎగ్జిట్ పోల్స్ నిజమవుతాయా లేకుంటే అట్టర్ ఫ్లాప్ అవుతాయా అన్నది మరికొన్ని గంటల్లోనే క్లియర్ కట్‌గా తెలిసిపోనుంది.మరోవైపు తెలంగాణలో ఓటర్ల తీర్పుపై తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగోళ్లు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా.. ఈసారి మాత్రం తెలంగాణలో ఎవరు గెలుస్తారన్న చర్చ నడుస్తోంది. వాస్తవానికి తెలంగాణలో కంటే పొరుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఆసక్తి నెలకొంది. పెద్ద ఎత్తున బెట్టింగ్‌లు కూడా కాస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇక గెలుపుపై ఎవరి అంచనాలు వాళ్లకు ఉన్నాయి. పోలింగ్ ముగిసిన అనంతరం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అంచనాలు తారుమారు కావడంతో ఒక విధమైన ఆందోళన మొదలైంది. పైకి గాంభీర్యంగా మేమే అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నా.. లోలోపల మాత్రం తెలియని టెన్షన్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక దాదాపుగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి. ఈసారి హస్తం హవా బాగా ప్రభావం చూపినట్లుగా కనిపిస్తోంది. అర్బన్ ఏరియాలో ఎలాగున్నా... రూరల్ ఏరియాలో మాత్రం చాలా బిగ్ ఛేంజ్ కనిపించినట్లుగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను బట్టి అర్థమవుతోంది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ గాలి బాగా వీచినట్లుగా తేటతెల్లమవుతోంది. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయొచ్చని అంచనాలు వేస్తున్నారు. అంతేకాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా చెయ్యి పార్టీకి ఊహించని విజయం దక్కొచ్చని సర్వేలు చెప్పుకొస్తున్నాయి. అలాగే మిగిలిన జిల్లాల్లో కూడా ఈసారి ఓ మోస్తరు నుంచి అధిక శాతం సీట్ల గెలుపొందుతామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా సింగరేణి ప్రాంత ఓటర్లతో పాటు నిరుద్యోగులు, కొత్త ఓటర్లు తమ వైపే ఉన్నారని అంచనాకు వస్తోంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతంలోని నియోజకవర్గాల్లో ఎక్కువ స్థానాలు తమ ఖాతాలోనే పడతాయని కాంగ్రెస్ ధీమాగా ఉంది. అంతేకాకుండా హైదరాబాద్ శివార్లలో కూడా కాంగ్రెస్‌కే భారీగా పోలింగ్ నమోదైందని అంచనా వేస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. గెలుపు కోసం ప్రధాన పార్టీలన్నీ అహర్నిశలు శ్రమించాయి. ఈసారి 70కు పైగా ఓటింగ్ శాతం నమోదైంది. అర్బన్ ఏరియాలో ఓటర్లు బద్ధకించినా.. రూరల్‌లో మాత్రం పోలింగ్ కేంద్రాలు జాతరను తలపించాయి. గ్రామీణ వాసులు చైతన్యం పొంది ఓటు వేశారు. ఇక చిన్నపాటి ఘర్షణలు తప్ప ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. పోలీసులు, అధికారులంతా ఊపిరిపీల్చుకున్నారు.

## తెలంగాణ పర్యాటక భవన్‌లో భారీ అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన మొదటి అంతస్తును సందర్శించి పరిశీలించారు. అనంతరం ఈ అగ్ని ప్రమాదం ఉద్దేశపూర్వకంగా మాత్రమే జరిగినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని కీలకమైన ఫైల్స్ ఈ ప్రమాదంలో అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారుతుందనే కారణంతోనే ఈ ప్రమాదాన్ని సృష్టించినట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి బాగోతం బట్టబయలు కాకుండా కుట్ర చేస్తున్నారని, ఇటీవల పర్యాటక శాఖ ఎండీ మనోహర్‌రావు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఊడిగం చేయడం వల్లే ఎన్నికల కమిషన్ ఆయనను సస్పెండ్ చేసినట్లు గుర్తు చేశారు. ఈ ప్రమాదంలో ఆయన ప్రమేయంపై కూడా విచారణ చేయాలని నారాయణ కోరారు. అలాగే ఘటనపై హైలెవెల్ ఎంక్వయిరీ వేయించాలని, అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఎపి పోలీసులపై సాగర్‌లో కేసు

### అర్థరాత్రి సిసి కెమెరాల విధ్వంసం..

### అక్రమంగా తెలంగాణ భూభాగంలోకి రాక

**నల్గొండ,డిసెంబర్1 :** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద హైటెన్షన్ కొనసాగుతోంది. ముళ్లకంచెల నడుమ సాగర్ డ్యాంపై పోలీసులు పహారా కాస్తున్నారు. కాగా ఏపీ పోలీసులపై నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏపీ పోలీసులు అనుమతి లేకుండా నాగార్జునసాగర్ డ్యామ్‌పైకి వచ్చి కుడి కాల్వకు నీటిని విడుదల చేశారని తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీసులు, తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు నాగార్జునసాగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని ఫిర్యాదులో అధికారులు తెలిపారు. దీంతో ఏపీ పోలీసులపై కేసు నమోదు చేశారు.నాగార్జున సాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏపీ పోలీసులపై ఈ కేసునమోదు చేశారు.ఎ-1గా ఏపీ పోలీస్ ఫోర్స్‌ను పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తెలంగాణ భూభాగంలోకి దౌర్జన్యంగా చొచ్చుకువచ్చారని తెలంగాణ స్టేట్ స్పెషల్ పో లీస్ ఫోర్స్ ఫిర్యాదు చేసింది.500 మంది సాయుధ బలగాలతో.. సాగర్ డ్యామ్‌పైకి ఏపీ పోలీ సులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు.ప్రధాన డ్యామ్‌లోని13నుంచి26 గేట్ల వరకూ ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డారని చెప్పారు. కుడికాలువ 5వ గేటు నుంచి కృష్ణా బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లు వదిలారని ఫిర్యాదులో వెల్లడించారు. ఏపీకి నీటిని అక్రమంగా వదిలారని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 447, 427 సెక్షన్ల కింద తెలంగాణఎస్పీఎఫ్‌పోలీసులు,తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు కేసు నమోదు చేశారు

## హ్యాట్రిక్ కొడతాం..

(మొదటిపేజీ తరువాయి)

నేతలు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై సీఎం వారితో మాట్లా డారు. ఫలితాలపై జరుగుతున్న ప్రచారంతో ఆందోళన చెందవద్దని.. రాష్ట్రాన్ని పాలించబోయేది బీఆర్ఎస్ పార్టీయేనని చెప్పినట్లు సమాచారం. ఓపిక పడితే 3వ తేదీన సంబురాలు చేసుకుందామని పార్టీ నేతలతో వ్యాఖ్యానించినట్లు తెలిసింది.ఇదిలా ఉండగా.. ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 2018లోనూ ఎగ్జిట్ పోల్స్‌లో ఒక్క సంస్థ మాత్రమే టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) గెలుస్తుందని సరిగా చెప్పిందని.. టీఆర్ఎస్(బీఆర్ఎస్) ఓడిపోతుందని చాలా సంస్థలు చెప్పాయని గుర్తు చేశారు. అప్పుడు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అన్నీ తప్పాయన్న ఆయన.. అప్పుడు ఫలితాలు ఎలా వచ్చాయో.. ఈసారి కూడా అలాంటి ఫలితాలే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ తమకు వ్యతిరేకంగా ఉండటం ఇదే తొలిసారి కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈసారి 80కి పైగా స్థానాలు వస్తాయని అనుకున్నామని.. కానీ 70 వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌కు అంత శాస్త్రీయ ఉందని అనుకోవట్లేదని చెప్పారు. పోలింగ్ జరుగుతుండగానే ఎగ్జిట్ పోల్స్ సర్వే జరుగుతుందని వెల్లడించారు. ఎగ్జిట్ పోల్స్ చూసి కార్యకర్తలు ఆందోళన చెందవద్దని మంత్రి కేటీఆర్ సూచించారు. అదేవిధంగా కేటీఆర్ విజయంపై ధీమాను పునరుద్ఘాటిస్తూ ఇవాళ మరో ట్వీట్ చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఎక్కువ చేసి చూపించినా.. వాస్తవ ఫలితాలు తమకే శుభవార్త చెబుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. చాలా కాలం తర్వాత ప్రశాంతంగా నిద్రపోయినట్లు కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎగ్జిట్ పోల్స్‌పై కేటీఆర్ సీరియస్ - 100 శాతం అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. తెలంగాణ శాసనసభకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. ఇక మిగిలింది ఓట్ల లెక్కింపు మాత్రమే. ఓట్ల లెక్కింపునకు సమయం ఉండడంతో.. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది..? ప్రజలు ఎవరికి పట్టం కట్టబోతున్నారు..?

## కమర్షియల్ సిలిండర్ ధర పెంపు

### ఎన్నికలు ముగియడంతో వాతలు

### స్వల్పంగా తగ్గిన పెట్రో,డీజిల్ ధరలు

**న్యూఢిల్లీ,డిసెంబర్1 :** కమర్షియల్ గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు బిగ్ షాక్ ఇచ్చారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయో లేదో అలా సిలిండర్ ధరల్లో మార్పు చోటు చేసుకుంది. దేశీయ చమురు కంపెనీలు 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరను రూ.21 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. గత నెలలో కూడా కమర్షియల్ సిలిండర్ల ధరను రూ.103 పెంచారు. దీంతో ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1796.50కు చేరింది. ఇక హైదరాబాద్ లో రూ.2024.5గా ఉంది. అయితే 14.2 కిలోల ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలో ఆయా కంపెనీలు ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం డొమెస్టిక్ సిలిండర్ రూ.918.50కి విక్రయిస్తున్నారు. అంతకుముందు ప్రభుత్వం ఈ సిలిండర్ ధరను రూ.200 తగ్గించింది. కాగా గ్యాస్ సిలిండర్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు రేట్లపై ఆధారపడి ఉంటుంది. ఈ ధరలను ప్రతి నెల ఒకటో తారీఖున మారుస్తుంటారు. మరోవైపు ఈ రోజు పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా 5పైసలు, 4పైసల చొప్పున తగ్గాయి. విజయవాడలో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 111.87 గాను, లీటర్ డీజిల్ రూ.99.61 గా ఉంది. హైదరాబాద్ లో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 109.66 గాను, లీటర్ డీజిల్ ధర రూ. 97.82 గా ఉంది, నిన్న నమోదైన ధరలతో పోల్చితే ఇవాళ హైదరాబాద్ లో పెట్రోల్, డీజిల్ ధరలలో ఎలాంటి తేడా లేదు. వాహన వినియోగదారులకు కాస్త ఉపశమనం కలిగింది. నవంబర్ 30తో పోలిస్తే.. పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా 5పైసలు, 4పైసల చొప్పున తగ్గాయి. విజయవాడలో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 111.87 గాను, లీటర్ డీజిల్ రూ.99.61 గా ఉంది. హైదరాబాద్ సిటీలో ఈ రోజు లీటర్ పెట్రోల్ ధర రూ. 109.66 గాను, లీటర్ డీజిల్ ధర రూ. 97.82 గా ఉంది, నిన్న నమోదైన ధరలతో పోల్చితే ఇవాళ హైదరాబాద్ లో పెట్రోల్, డీజిల్ ధరలలో ఎలాంటి తేడా లేదు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ రోజు లీటరు పెట్రోల్ ధర రూ. 96.72 గాను, లీటర్ డీజిల్ ధర రూ. 89.62 గా నమోదైంది, దేశ ఆర్థిక



రాజధాని ముంబై నగరంలో నేడు లీటర్ పెట్రోల్ ధర రూ. 106.31గాను, అలాగే డీజిల్ ధర లీటర్ రూ. 94.27గా నమోదు కాగా.. నిన్నటి ధరలతో పోల్చితే ఈ రోజు కూడా పెట్రోల్, డీజిల్ ధరలలో ఎలాంటి వ్యత్యాసం లేదు.

# 15శాతం పెరిగిన జిఎస్టీ వసూళ్లు

## రికార్డు స్థాయిలో రూ.1.67 లక్షల కోట్లు రాక




**న్యూఢిల్లీ,డిసెంబర్1 :** వస్తు సేవల పన్ను జిఎస్టీ వసూళ్లు నవంబర్ మాసంలో 15 శాతం పెరిగి రికార్డు స్థాయిలో రూ.1.67 లక్షల కోట్లు వసూలైనట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మాసంలో వసూలైన రూ.1,67,929 కోట్ల మొత్తంలో సీజీఎస్టీ నుంచి రూ.30,420 కోట్లు, ఎస్‌జీఎస్టీ నుంచి రూ.38,226 కోట్లు, ఐజీఎస్టీ నుంచి రూ.87, 009 కోట్లు (సరకు దిగుమతి వసూళ్లు రూ.39,198 కోట్లతో కలిపి), సెస్ రూ.12,274 కోట్లు ఉన్నట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో తెలిపింది.నవంబర్ నెలలో దేశవాళీ ట్రాన్సాక్షన్ల ద్వారా (దిగుమతి సేవలతో సహా) వసూలైన రెవెన్యూ గత ఏడాది ఇదే నెలలో వచ్చిన ఆదాయం కంటే 20 శాతం పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1.60 లక్షల కోట్ల మార్క్‌ను దాటి జీఎస్టీ వసూళ్లు రావడం ఇది ఆరోసారి' అని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. గత అక్టోబర్‌లో జీఎస్టీ ఆదాయం 13 శాతం పెరిగి రూ.1,72,003 కోట్లు వసూలైంది. ఏప్రిల్ 2023లో అత్యధికంగా రూ.1,87,035 కోట్లు వసూలయ్యాయి.

# దొంగ సర్వేలతో ప్రజల్లో అయోమయం

## కాంగ్రెస్ నేతలపై మంత్రి గౌడ్ మండిపాటు



**మహబూబ్‌నగర్,డిసెంబర్1 :** కాంగ్రెస్ దొంగసర్వేలు, దొంగ హామీలతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని కాంగ్రెస్ నేతలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఎగ్జిట్ పోల్స్ అన్ని బూటకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో కూడా ఇలాగే హంగామా, హైపు చేశారు. కాంగ్రెస్ కుల రాజకీయాలు, బీజేపీ మత రాజకీయాలు చేశారు. నీచ, స్వార్థ రాజకీయాలతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. 3వ తేదీన తప్పకుండా కేసీఆర్ మూడవ సారి సీఎం కావటం ఖాయం. తొమ్మిదిన్న ఏళ్లలో చేసిన అభివృద్ధితో తాము గెలుస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసిన నేత కేసీఆర్. రేవంత్ రెడ్డి కుల రాజకీయాలతో ప్రజలను విడగొట్టాలని చూశారు. గెలిచిన ఎమ్మెల్యేలను హైదరాబాద్‌లో పెట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉంది. డీకే శివకుమార్ చేతిలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కీలుబొమ్మలుగా మారారు. ఈ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష. కేసీఆర్ లేని తెలంగాణను ఇక్కడి ప్రజలు ఊహించ లేరని అన్నారు. రాష్ట్రంలో హంగ్ వచ్చే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ దే మూడోసారి విజయం తథ్యమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# సిబిఐ కోర్టులో లొంగిపోయిన భాస్కర్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్1 :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితుడు, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డికి కండిషన్ బెయిల్ ముగిసింది. కండిషన్ బెయిల్ ముగియడంతో సీబీఐ కోర్టులో భాస్కర్‌రెడ్డి లొంగిపోయారు. ఇప్పటికే భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. ఆయన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సీబీఐ కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసింది. నవంబర్ 30 వరకు కండిషన్ బెయిల్ మీద భాస్కర్‌రెడ్డి బయట ఉన్నారు. కండిషన్ బెయిల్ ముగియడంతో చంచల్ గూడా జైల్లో భాస్కర్‌రెడ్డి లొంగిపోయారు. ప్రస్తుతం చంచల్ గూడా జైల్లో భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

# ర్యాష్ డ్రైవింగ్..మహిళ మృతి

## పోలీస్ అధికారి తనయుడి నిర్వాకం



**వరంగల్,డిసెంబర్1 :** వరంగల్ సిటీలో ఓ పోలీస్ అధికారి కొడుకు అతివేగంతో కారు నడుపడంతో ఓ మహిళ దుర్మరణం చెందింది. నిందితుడు వంశీ అని పోలీసులు గుర్తించారు. ఇతను ఎక్సైజ్ సీఐ కుమారుడు. హన్మకొండ జిల్లాలోని కాజీపేట కేంద్రంలో ఈ ప్రమాద ఘటన జరిగింది. స్థానిక సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్ దగ్గర కవిత అనే మహిళ బైక్ ఎక్కబోతుండగా, స్విఫ్ట్ డిజైర్ కారు అతి వేగంతో దూసుకొచ్చి కవితను గుద్దేసింది. ఓటు వేయడం కోసం దంపతులు ఆ ప్రాంతానికి వచ్చి తిరిగి బైక్ పై వెళ్లాలని ప్రయత్నించగా ఈ ప్రమాదం జరిగింది. నిందితుడు తన కారును రాంగ్ సైడ్‌లో ఓ బైక్‌ను ఓవర్ టేక్ చేయబోయినట్లుగా సీసీటీవీ కెమెరాలో రికార్డు అయిన వీడియోను బట్టి తెలుస్తుంది. అదే సమయంలో రోడ్డు పక్కనే తన భర్త బైక్ ఎక్కబోతున్న కవితను కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది.

# ప్రభుత్వ నిర్ణయాలపై కట్టడి

## ఇసికి ఫిర్యాదు చేయనున్న కాంగ్రెస్

**హైదరాబాద్,డిసెంబర్1 :** శనివారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌ను తెలంగాణ కాంగ్రెస్ నేతలు కలవనున్నారు. కేసీఆర్ ఓటమి భయంతో రైతుబంధు నిధులను ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారని, కమీషన్ల కోసం రైతు బంధు నిధులు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న అసైన్డ్‌మెంట్ భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ జరుగుతుందని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఓటమి భయంతో రైతు బంధు నిధులను ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారు. కమీషన్ల కోసం రైతు బంధు నిధులు కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న అసైన్డ్‌మెంట్ భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ జరుగుతుంది. ప్రభుత్వ అన్ని లావాదేవీలపై నిఘా పెట్టాలని ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తాం. ప్రభుత్వ లావాదేవీలపై విజిలెన్స్ నిఘా పెట్టాలని, ఇటు హైదరాబాద్‌లో అటు ఢిల్లీలో ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం.' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# కృష్ణా జలాల వివాదం సుప్రీం కోర్టులో విచారణ



**న్యూఢిల్లీ,డిసెంబర్1 :** సుప్రీంకోర్టులో కృష్ణా జలాల వివాదం కేసుపై శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి విజ్ఞప్తి మేరకు ఈ వివాదంపై కేసు విచారణను జనవరి 12కు కోర్టు వాయిదా వేసింది. అయితే, కృష్ణా ట్రిబ్యునల్‌కు నూతన విధి విధానాలు ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో విచారణ సందర్భంగా దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు మరింత సమయం కేంద్ర జలశక్తిశాఖ న్యాయవాది.. సుప్రీంకోర్టును కోరారు. దీంతో, విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# జనసేనకు ప్రజలే అండదండ

- ప్రజల కోసమే మా పోరాటం
- జనసేన పెట్టినప్పుడు ధైర్యమే ఆయుధం
- యువత అండదండలతోనే ముందుకు సాగుతున్నాం
- వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై రాజలేని పోరాటం
- ఎపిలో ఎన్నికలకు మరో వందరోజులే ఉన్నాయి
- ఇప్పటి నుంచే కదనరగంలోకి దిగాల్సిందే
- జనసేన విస్తృతస్థాయి సమావేశంలో పవన్ కళ్యాణ్



**అమరావతి,డిసెంబర్1 :** వైసీపీకి భావజాలం లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల కోసం జనసేన రాజీలేని పోరాటం చేస్తోందని, ఇదే జనసేనతో ఉన్న బంధం అన్నారు. ప్రజలు జనసేనను నమ్మారని, పోరాటానికి స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. తెలంగాణలో పోరాటం చేయడానికి ఇదే కారణమని అన్నారు. అలాగే ప్రధాని అంతటి వ్యక్తి జనసేన బలాన్ని గుర్తించడం చిన్న విషయం కాదన్నారు. శుక్రవారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో పవన్ కళ్యాణ్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పవన్ అధ్యక్షతన జరిగిన భేటీలో నాదెండ్ల మనోహర్, నాగబాబు, రాష్ట్రస్థాయి నేతలు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ ప్రకటించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై జనసేన నేతలతో చర్చించారు. జనసేన, టీడీపీ ఉమ్మడిగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ...వైసీపీ వంటి పార్టీలకు ఈ పరిణామాలు ఇబ్బంది అనిపిస్తాయి. బీజేపీ, టీడీపీతో ఎలా కలుస్తారని నన్ను అంటున్నారు. అసలు నన్ను విమర్శించే అర్హత వైసీపీలో ఎవరికీ లేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజలు క్షేమం, రాష్ట్ర అభివృద్ధే ముఖ్యంగా తీసుకుంటాను. జనసేనకు యువతే పెద్ద బలం. రాష్ట్రంలో జనసేనకు ఆరున్నర లక్షల క్యాడర్ ఉంది. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది. యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారు. జనసేన యువత బలం చూసి బీజేపీ పెద్దలే ఆశ్చర్యపోయారు. నన్ను, నా భావజాలాన్ని నమ్మే యువత వస్తున్నారు. నేనం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తాను. నేను మొదట్నుంచీ పదవులు కోరుకోలేదు. స్వార్థం వదిలేయాలని నేతలను కోరుతున్నాను. చేసే పని, పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుంది. యువత ధైర్యంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని ముందునుంచీ పిలుపు ఇచ్చానని చెప్పారు. ఏపీ భవిష్యత్తును ఒక నిర్దిష్టమైన విధానంలో అభివృద్ధి పథంలో నడిపించాలి. ఏపీలో ఎన్నికల కోసం వంద రోజుల సమయమే ఉంది. మనం ప్రజల్లోకి వెళ్లాలి.జనసేన పార్టీ స్థాపించినప్పుడు గుండె ధైర్యం తప్ప నాతో ఎవరూ లేరు. జనసేనకు బలం మన యువతరం. రెండు కోట్ల లోపు బ్జడెట్‌తో నేను పార్టీ పెట్టాను.జనసేనకు 13వేల మందిగా ఉన్న యువత నేడు 6 లక్షలకు చేరారు. ప్రజలు నాకు ఇస్తున్న గౌరవంతో నాకు మరింత కృతజ్ఞత పెరుగుతుంది. సమస్యలు పట్ల స్పందించడమే నా విధానం. సుగాలి ప్రీతి విషయంలో చాలా ఆవేదన చెందాను. పది మందికి డబ్బులు ఇవ్వకుండా స్వచ్ఛందంగా యువత తరలి వస్తున్నారని పవన్ కళ్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లో అత్యల్ప ఓటింగ్ బాధాకరం. తెలంగాణ ఎన్నికల ఓటింగ్ శాతం చూసి బాధ కలిగించింది. బీజేపీ వంటి జాతీయ పార్టీ అధ్యక్షులు కూకట్‌పల్లిలో జనసేన కండువా కప్పుకుని ప్రచారం చేయడం ఆనందం కలిగించింది. జనసేనకు కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్న యువతను చూసి వారు ఆశ్చర్యపోయారు. యువత ఆదరణ చూసే తెలంగాణలో 8 చోట్ల పోటీ చేశాం.మాజీ సీఎం కుమార్తె, సీఎం సోదరిగా ఉన్న వారు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి నిలపలేక పోయారు. తెలంగాణలో నేను పెద్దగా పర్యటనలు చేయలేదు. నా భావజాలం నచ్చి నాతో కలిసి యువత అడుగులు వేసింది. ఎనిమిది స్థానాల్లో వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోటీ చేశారు. జనసేన ఐడియాలజీ నచ్చే వారు ముందుకు వచ్చారు.జనసేన అనేది వ్యక్తుల పార్టీ కాదు... భావజాలంతో నడిచే పార్టీ... ఇది భవిష్యత్తులో తప్పకుండా కనిపిస్తుంది. ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకం అన్న బీజేపీ జనసేనను మిత్ర పక్షంగా కలుపుకుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ప్రభాస్ అభిమానులకు పండగే

## గూస్‌బంప్స్ తెచ్చేలా సలార్ ట్రైలర్



**హైదరాబాద్,డిసెంబర్1 :** ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సలార్ ట్రైలర్ విడుదలయ్యింది. ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న పాన్‌ఇండియా చిత్రం 'సలార్' పై ఇప్పటికే అంచనాలు దాటి ఎక్కడికో పోయాయి. ఈ సినిమా నుంచి అప్డేట్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా నెలల పైబడి ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు వారిని సంతృప్తి పరుస్తూ ట్రైలర్ ఎట్టకేలకు చెప్పిన విధంగానే రాత్రి 7.19 గంటలకు విడుదలైంది. 3 నిమిషాల 47 సెంకడ్ల నిడివితో ఈ ట్రైలర్ ఆద్యంతం ఫ్యాన్స్ అంచనాలకు తగ్గట్టుగా రూపొందింది. రెండు రోజుల ముందు నుంచి సోషల్‌మీడియా ఎక్స్‌లో సలార్ ట్రైలర్ దే అంటూ హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో ఉందంటే బజ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రైలర్‌లో ఒక్కో సీన్ గూస్‌బంప్స్ తెచ్చేలా ఉండగా రవి బసూర్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అంతకు మించి అనేలా ఉంది. వీటన్నింటిని మించి ఒక్కో పాత్ర డైలాగ్స్ అయితే ఫ్యాన్స్‌కు పిచ్చెక్కించేలా ఉన్నాయి. యాక్షన్ సీన్స్ భీబత్సమే అన్నట్లుగా ఉన్నాయి. ప్రభాష్ కు ఇచ్చిన ఎలివేసన్స్ అయితే అంతకుమించి అనేలా ఉన్నాయి. మొత్తంగా ట్రైలర్ చూస్తేఔను తలదన్నేలా ఉన్నాయి. కేజీఎఫ్, కాంతారా వంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత హోంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా వస్తున్నది. ఈ క్రమంలో మొదటి భాగం సలార్ సీజ్‌ఫైర్ పేరుతో క్రిస్మస్ పండుగ సందర్భంగా డిసెంబర్ 22 న విడుదల చేస్తున్నారు. శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. మలయాళ అగ్ర నటుడు పృథ్వీరాజ్ ప్రతినాయకుడిగా చేస్తుండగా, జగపతి బాబు, శ్రీయా రెడ్డి ఇతర ముఖ్య పాత్రల్లో కనపడ నున్నారు.ఇదిలాఉండగా షారుఖ్ ఖాన్, రాజ్ కుమార్ హిరానీ కాంబినేషనన్‌లో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన 'డంకి' ఆబీనీతి పాన్ ఇండియా సినిమా అదే రోజు దేశవ్యాప్తంగా విడుదల కావడం ఇప్పుడు అంతటా హాట్ టాపిక్‌గా ఉంది. అయితే సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ సినిమాపై అభిమానులు పెట్టుకున్న హోప్స్ ఒక్కోక్క దానికి క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా 'కేజీఎఫ్' చిత్రంతో 'సలార్'ను పోల్చుకోవద్దనీ, ఈ సినిమా చాలా విభిన్నం అని ప్రశాంత్ నీల్ ఓ ఆంగ్ల వెబ్ సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'బద్ధ శత్రువులుగా మారిన ఇద్దరు మిత్రుల కథ ఇదనీ, ఇందులో ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్ స్నేహితులుగా నటిస్తున్నారన్నారు. కథలో సగ భాగం ఫస్ట్ పార్ట్‌లో ఉంటుందని, కథ డిమాండ్ మేరకు రెండో భాగాన్ని కూడా తీయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే రామోజీ ఫిల్మ్‌సిటీలో సిమ్రత్‌కౌర్ తదితరులపై రాజు సుందరం నృత్య దర్శకత్వంలో ఓ ప్రత్యేక గీతాన్ని చిత్రీకరించగా తదుపరి సినిమా సెన్సారు కార్యక్రమాలకి సన్నాహాలు చేస్తున్నట్టుగా పరిశ్రమలో టాక్ నడుస్తోంది. అందుకోసమం ఇందులో పనిచేసిన ఆర్టిస్టుల చేత డబ్బింగ్ చెప్పించే పనిలో చిత్ర నిర్వాహకులు ఉన్నారు. ఈ చిత్రం ఐమాక్స్ వెర్షనలో కూడా రిలీజ్ కానుంది.

# కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

తగ్గిందని చెప్పారు. 2018లో 73.37 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. రాష్ట్రంలో డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 49 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చిందని అన్నారు. ఈ ఎన్నికల్లో లక్షా 80 వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఓట్ ఫ్రమ్ హోమ్ మంచి ఫలితాలను ఇచ్చిందని, 80 ఏండ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించామని అన్నారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 90.03 శాతం, హైదరాబాద్‌లో అత్యల్పంగా 46.56 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. ఇక నియోజక వర్గాల వారీగా చూస్తే మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం, యాకుత్‌పురాలో 39.6 శాతం పోలింగ్ నమోదైందని వికాస్ రాజ్ వెల్లడించారు. చాలా చోట్ల రాత్రి 9.30 వరకు పోలింగ్ జరిగిందని తెలిపారు. ఈసారి ఓటర్లలో 18, 19 ఏండ్ల వయసున్న వారు 3.06 శాతం ఉన్నారన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్రంలోని 79 నియోజక వర్గాల్లో 75 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. ఓట్ ఫ్రం హోం మంచి ఫలితాన్ని ఇచ్చింది. తెలంగాణలో ఎక్కడా రీపోలింగ్ కు అవకాశమే లేదు.' అని సీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో 1.80 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కున్నారని, 80 ఏళ్లు పైబడిన వారికి ఓట్ ఫ్రం హోం అవకాశం ఇచ్చామని వివరించారు. ఎన్నికల కోసం 2 లక్షల కంటే ఎక్కువ మంది సిబ్బంది కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. 18 - 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఓటర్లు 3.06 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. థర్డ్ జెండర్స్ కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారని చెప్పారు. 27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 7,591 కేంద్రాల వెలుపల సీసీ టీవీ సదుపాయం కల్పించినట్లు వివరించారు.

# అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటే చర్యలు

ఈ రెండు మూడు రోజుల్లో కాంట్రాక్టర్లకు వేలకోట్ల బిల్లులు చెల్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.రెవెన్యూ వ్యవస్థను అప్రమత్తంగా ఉండాలని.. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు అధికారులు చేయొద్దని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర అధికార పార్టీ కుట్రలు చేసే ప్రమాదం ఉందన్నారు. ఓటమి భయంతో బీఆర్ఎస్ నేతలు ఏదైనా చేస్తారని భట్టి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలు నమ్మారని.. ఎన్నికల్లో ప్రజలు పెద్దఎత్తున కాంగ్రెస్ ను దీవించారని భట్టి విక్రమార్క చెప్పారు. ఎగ్జిట్ పోల్స్ లో కాంగ్రెస్ భారీ విజయం సాధిస్తుందని తేలిందన్నారు. ధరణితో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు భట్టి. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ బీఆర్ఎస్ నేతలు భూ దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. ధరణిని అడ్డం పెట్టుకుని హైదరాబాద్ పరిధిలో వేలాది ఎకరాలు ఆక్రమించారని తెలిపారు. లక్ష కోట్ల విలువైన భూములను ప్రజలకు ప్రభుత్వానికి చెందకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఆరిపోయే దీపానికి అధికారులు సహకరించొద్దని కాంగ్రెస్ నేత మధుయాష్కి సూచించారు. ఇష్టానుసారంగా బిల్లులు చెల్లించొద్దని హెచ్చరించారు. కమీషన్ల కసమే కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి సహకరించిన అధికారులను వదలబోమన్నారు. ప్రగతి భవన్ నుంచి వందల కోట్లు తరలిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఆస్తులను దోచుకున్న కల్వకుంట్ల కుటుంబాన్ని వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.



కమీషన్ల కోసమే ఎగ్జిట్ పోల్స్ ఫేక్ అంటూ కేటీఆర్ చెబుతున్నారని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ వచ్చేది లేదు సచ్చేది లేదన్నారు.

# కొల్లు రవీంద్రవి సిగ్గులేని రాజకీయాలు

## నిజాయితీ రాజకీయం చేస్తే మంచిది

## మాజీమంత్రి పేర్ని నాని ఆగ్రహం

**విజయవాడ,డిసెంబర్1 :** సిగ్గులేని రాజకీయాలు ఆపి నిజాయితీ రాజకీయాలు చేయాలని టీడీపీ నేత కొల్లు రవీంద్రకు మాజీ మంత్రి పేర్ని నాని సూచించారు. బందరు అభివృద్ధి రవీంద్ర చేసిందేమిటో తాను చేసిందేమిటో శ్వేతపత్రం విడుదల చేద్దామా అని సవాల్ విసిరారు. పేర్నినాని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కొల్లు రవీంద్రకు దేవుడు సిగ్గు లేకుండా మాట్లాడమనే ఒక శాపం ఇచ్చాడు. సామాజిక సాధికారిక యాత్ర విజయంతంపై పట్టలేనంత కోపం ఈర్ష్య, ద్వేషంతో అబద్దాలు మాట్లాడి కడుపు మంట తీర్చుకుంటున్నాడు. మదర్సా స్థలం మీ పార్టీ కౌన్సిలర్ కుమారుడి పేరు మీద ఇచ్చావు. మీ హయాంలో పోర్ట్ కట్టకుండానే 8.70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టావ్. పైలాన్ కట్టిన స్థలం కూడా ఒక పేద రైతు వద్ద బలవంతంగా లాక్కున్నారు. పేద ప్రజల స్థలాలు తీసుకొని 11 వేల ఏకరాల్లో పోర్ట్ అని ఎలక్షన్ కోడ్ వచ్చే 10 రోజుల ముందు శంఖుస్థాపన చేశావ్. మెడికల్ కాలేజ్ నీ హయంలో అంటున్నావ్. ఏ మాత్రం సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావ్. నువ్వు కనీసం ఒక్క జీవో అయినా ఇచ్చావా?. ఇస్తే చూపించు. ఈరోజు పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పేర్ని నాని చలవే. ఎవరో బ్రతుకుదెరువు కోసం వచ్చిన ఒకడు రాసిన స్క్రిప్ట్‌ని చదువుతూ అబద్దాలు చెప్పడం కాదు. ఇప్పటి వరకు బస్సు యాత్ర బాగానే జరిగింది అని అనుకుంటున్నాం. కానీ, నీ ఏడుపు చూసి బ్రహ్మాండంగా జరిగిందని అనుకుంటున్నాం. సిగ్గులేని రాజకీయాలు ఆపి నిజాయితీ రాజకీయాలు చేయండి. నేను నా కొడుకుని క్రొత్తగా ప్రమోట్ చేసుకోవడం ఏంటి?. గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు అంటూ కామెంట్స్ చేశారు. బందరు అభివృద్ధిలో నువ్వు చేసింది ఏమిటో, నేను చేసింది ఏమిటో శ్వేత పత్రం విడుదల చేద్దామా..మదరాసు స్థలంపై ఒక సంస్థకు ఇచ్చే స్థలం ఒక వ్యక్తి పేరు మీద అదికూడా మీ పార్టీ కౌన్సిలర్ కుమారుడి పేరు మీద ఇచ్చావు. పోర్ట్ విషయంలో కట్టని పోర్ట్‌కి 8.70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టావ్, కనీసం పైలాన్ కట్టిన స్థలం కూడా ఒక పేద రైతు వద్ద బలవంతంగా లాక్కున్నారు. పేద ప్రజల స్థలాలు తీసుకొని 11 వేల ఏకరాలల్లో పోర్ట్ అని ఎలక్షన్ కోడ్ వచ్చే 10 రోజుల ముందు శంఖుస్థాపన చేశావ్.. మెడికల్ కాలేజీ నా హాయంలో అంటున్నావు ఏ మాత్రం సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావ్, కనీసం ఒక్క జీఓ అయిన ఇచ్చావా అయితే చూపించు. ఈరోజు పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అంటే పేర్ని నాని,జగన్మోహన్ రెడ్డి చలువ కదా. ఇప్పటి వరకు బస్సు యాత్ర బాగానే జరిగిందని అనుకుంటున్నాము,

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఉండటంతో ఆ పార్టీ శ్రేణులు కలవరపడుతున్నాయి. అయినా బీఆర్ఎస్ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలకు భిన్నంగా అసలు ఫలితాలు ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. హంగ్ వస్తే మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. మరోవైపు ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేతలతో సీఎం కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మనమే మరోసారి రాష్ట్రానికి సుపరిపాలన అందించబోతున్నామని కేసీఆర్ అన్నారు. ఎందుకు పరేషాన్ అవుతున్నారని.. రెండు రోజులు నిమ్మలంగా ఉండాలని కేసీఆర్ తమ పార్టీ సీనియర్ నేతలకు సూచించారు. 3వ తేదీన అందరం కలిసి సంబరాలు చేసుకుందామని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా తాము హ్యాట్రిక్ కొట్టబోతున్నామని పార్టీ శ్రేణులకు సమాచారం ఇస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ బుల్‌షిట్ అని.. గతంలోనూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పు అయ్యాయని.. తమకు ఎగ్జిట్ పోల్స్‌తో పనిలేదని.. ఎగ్జాట్ పోల్స్ తమకు అనుకూలంగా వస్తాయని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# హంగ్ వస్తే అవస్థలే !

తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయ్యింది...ఇక కౌంటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇవిఎలంను స్ట్రాంగ్ రూమ్‌లకు పంపి పటిష్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయని ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహలు నెలకొన్నాయి. గ్రామాల్లో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. కానీ కొన్ని సర్వే సంస్థలు కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. హంగ్ రావాలని కూడా కొందరు కోరుకుంటున్నారు. మంత్రి కెటిఆర్ కూడా ఈ సర్వేలను కొట్టి పారేశారు. తుదివిజయం తమదేనని, మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందు గానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్న దానిపై ప్లాన్ డీ చేసుకున్నాయి. ఎన్నికల కౌంటింగ్ తర్వాత హంగ్ వస్తే.. ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం లేదు. ఓ రెండు పార్టీలు కలిసి ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. ఆ రెండు పార్టీలు ఏమిటన్నది ఇప్పుడు కీలకం. బీఆర్ఎస్ పార్టీ ఏ జాతీయ పార్టీతో కలుస్తుందన్నదే చర్చనీయాంశం. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు కలవవు. బీఆర్ఎస్‌తో ఓ జాతీయ పార్టీ మాత్రమే కలవాల్సి ఉంటుంది. బిజెపిలో కూడా హంగ్ వస్తుందన్న ఆశలు ఉన్నాయి. హంగ్ వస్తే తమదే విజయం అన్న ధీమాలో బిఆర్ఎస్ ఉంది. ఎన్నికలకు ముందు నుంచే బిజెపి, బిఆర్ఎస్, ఐఎఐఎం అవగాహనతో ఉన్నాయన్న ప్రచారం ఉంది. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 50 సీట్లు వచ్చినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే.. మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. అలాగే బిజెపి కూడా పరోక్ష లేదా ప్రత్యక్ష మద్దతుగా సిద్దంగా ఉంది.రెండు పార్టీల మధ్య ఆ అవగాహన ఉంటుంది. ఎలా చూసినా మజ్లిస్‌కు ఆరు నుంచి ఏడు స్థానాలు ఖాయం. నాంపల్లి సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. అక్కడ ఫలితం తారుమారైతే ఆరు స్థానాలు ఖాయం. బీఆర్ఎస్‌కు తగ్గే సీట్లు ఈ వీటితో సరిపోతే పంచాయతీనే ఉండదు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో మరోసారి అధికారానికి దూరం అవుతాయి. అంటే హంగ్ వస్తే బీఆర్ఎస్ – మజ్లిస్ కలిసేందుకు మొదటి చాయిస్ ఉంది. మొదటికి బీఆర్ఎస్ కనీసం 50 సీట్లు సాధించాల్సి ఉంటుంది. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ బీఆర్ఎస్ కు ఇన్ని స్థానాలు ఇవ్వడం లేదు. మజ్లిస్ మద్దతు కూడా సరిపోనంత తక్కువగా బీఆర్ఎస్‌కు సీట్లు వస్తే.. ఆ పార్టీకి అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. ఒకవేళ బిఆర్ఎస్‌కు 45 సీట్లు వచ్చినా బిజెపికి కనీసం 15 సీట్లు వస్తే ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. బీజేపీ పార్టీలతో చర్చలు జరపడానికి అవకాశం ఉంది. మజ్లిస్ ను పూర్తిగా పక్కన పెట్టేస్తే.. బీజేపీకి అంత కన్నా ఎక్కువ సీట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది ఎందుకంటే.. బీజేపీ బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వకుండా ఉండలేదు. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు తమవంతు ప్రయత్నం చేస్తుంది. దానికి తగ్గట్లుగా రాజకీయాలు చేయడంలో బీజేపీ రాటుదేలిపోయింది.ప్రభుత్వ ఏర్పాటుకు తమపై ఆధారపడే అన్ని సీట్లు సాధించాలని పార్టీ నేతలకు ఎన్నికలకు ముందే దిశానిర్దేశం చేశారని ఇప్పటికే వినిపిస్తోంది. పార్టీ పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించడం కష్టమైన పరిస్థితుల్లో బీజేపీ అదే వ్యూహాన్ని అమలు చేసిందని చెబుతున్నారు. ఎన్నికల ఫలితాల ముందు రాజకీయాలకు.. ఎన్నికల ఫలితాల రాజకీయాలకు సంబంధం ఉండదు. అప్పటి రాజకీయాలు అప్పటివే. బీఆర్ఎస్, బీజేపీ పొత్తుల్ని ఎవరూ కాదనలేరు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుందన్నది కూడా ప్రశ్నే. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్ట రాకపోతే కాంగ్రెస్ పార్టీకి ప్లాన్ ఉందో లేదో స్పష్టత లేదు. అయితే ఇదే పరిస్తితి కాంగ్రెస్‌కు వచ్చినా ఎఐఎం కూడా సిద్దంగా ఉంటుంది. ఎఐఎం కూడా ఇలాంటి పరిస్థితి రావాలనే కోరుకుంటోంది. గతంలో అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఇలాంటి ప్రకటన చేసిన సందర్భం ఉంది. నిజానికి తెలంగాణ ఎన్నికలు ఇతర పార్టీల కంటే.. కాంగ్రెస్ కు అతి పెద్ద సవాల్. కాంగ్రెస్ మెజార్టీ మార్క్ ను తెచ్చుకుంటే... ఏ సమస్యా ఉండదు. ఓ సారి కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేస్తే.. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తారు. గతంలో కేసీఆర్ చూపించిన దారిలోనే వెళ్లవచ్చు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే.. ఆ ప్రభుత్వానికి మజ్లిస్ మద్దతు తెలుపుతుంది. అందులో సందేహం లేదు. కానీ ప్రభుత్వం ఏర్పాటుకు సీట్లు తగ్గితే కాంగ్రెస్ ఏంచేస్తుందన్నది చర్చగా మారింది. తొలుత బొటాబొటీగా 60 సీట్లు వచ్చినా కాంగ్రెస్ అధికారం ఏర్పాటు చేయడం ఖాయం. లేకుంటే మజ్లిస్ మద్దతు ఇచ్చేంత సీట్లు రావాలి. ఒక వేళ అధికారంలో భాగం పంచుకోకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వెంట ఉంటారని గ్యారెంటీ ఉంటుంది. అప్పుడు బిఆర్ఎస్‌లో గెలిచినా, బిజెపిలో గెలిచినా గోడదుంకడం ఖాయం. తెలంగాణ ఫలితాల్లో హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్నపార్టీకి ఎమ్మెల్యేల్ని కాపాడుకోవడం పెద్ద సమస్య అవుతుంది. మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో పోరాడటం సమస్యగా మారుతుంది. అలాగని బీఆర్ఎస్ పార్టీ కూడా ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కష్టమే. ఒక వేళ మజ్లిస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలిగిగే సీట్లు తెచ్చుకున్నా... అది ముళ్లబాటే అవుతుంది.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బానిసత్వానికి అడ్డుకట్ట

## డిసెంబర్ 2... అంతర్జాతీయ బానిసత్వ విముక్తి దినోత్సవం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన.ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హెూటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్ల వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం.యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధిం చింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

–ఎడిటర్

# మన్నించమ్మ



వేవేల అనుభూతులకు ఆదివి నీవు...
పుట్టుక నుండి మరణం వరకు
అనుభవాల పరంపర ...మకరందాలు నింపిన
పుష్పాల చిరునవ్వుతో స్వాగతం పలికావు...
స్వచ్ఛమైన స్వేచ్ఛ ఊపిరులు మా
కందించిన పెన్నిధి... బాల్యం నుండి
మరుభాల్యం వరకు చేదోడువై నిలిచావు ...
నిప్పులు కురిసే ఎండన సేద
తీర్చినఅమ్మవూ.. ..వానజల్లులకు గొడుగై
నిలిచి ఒడిన పొదువు కున్నావు..
అనాలోచిత ఆలోచనలతో పొడిచా
వెన్నుపోటు... నిన్ను మట్టు బెట్టా పూరించా
నాగరికత శంఖారావం... గడిచిన గతమంతా
మేల్కొలిపే వాసంత సమీరమై... నిర్లిప్తత
నిండిన మస్తిష్కపు దోనె చేపట్టే నాగరికత ...
నిన్ను చేజేతులా కబళించాను రాబందునై
నేడాయే నా జీవనం కల్లోలసంద్రం...
పుట్టుక నుండి పుడకల వరకు నా తోడు
నీవు...మన్నించమ్మా, పట్టాలు తప్పిన
బ్రతుకును ఉద్ధరించు...చినుకై చేరి
పరచవమ్మా పచ్చని తివాచీ...
మౌనాన్ని ఆశ్రయించి మునిలా నేనున్నా
నీకై వేచి...నీ చల్లని చూపులు చిరుజల్లై నను
తాకాలమ్మా..

**సి.హేమలత, లతాశ్రీ, పుంగనూరు**

# సాగర్ డ్యామ్ వద్ద సడలని ఉద్రిక్తత

**ఇరు ప్రాంత పోలీసలు పహారా**

**పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు**

గుంటూరు/నల్లగొండ,డిసెంబర్1 : నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర రెండోరోజు ఉద్రిక్తత కొనసాగుతోంది. ముళ్లకంచెల మధ్య సాగర్ డ్యాంపై రెండు తెలుగురాష్ట్రాల పోలీసుల పహారా కొనసాగుతోంది. సాగర్ ప్రాజెక్ట్ పై ఏపీ వైపు, తెలంగాణ వైపు భారీగా పోలీసులు మోహరించారు. గురువారం మధ్యాహ్నం దౌర్జన్యంగా కుడి కాల్వకు ఏపీ అదికారులు నీటిని విడుదల చేసుకున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దగ్గర పరిస్థితులపై తెలంగాణ,ఏపీ ప్రభుత్వాలు అరా తీస్తున్నాయి. ఏపీ పోలీసుల దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్స్, ధ్వంసం చేసిన సీసీ కెమెరాలు అక్కడి పరిస్థితులను సిఎంవో అధికారి స్మితా సబర్వాల్ పర్యవేక్షిస్తున్నారు. కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ నిబంధనలు ఏపీ ప్రభుత్వం పాటించడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే సుమారు 4వేల క్యూసెక్కుల నీటిని ఏపీ విడుదల చేసుకుంది. ప్రస్తుతం సాగర్‌లో 522 అడుగుల నీటిమట్టం ఉండగా.. మరో 12 అడుగులకు చేరితే డెడ్ స్టోరేజీకి చేరే అవకాశముంది. నేడు ఇరు రాష్ట్రాలకు చెందిన ఐజీ స్థాయి అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అంచనా వేసే అవకాశముంది. 2015 ఫిబ్రవరి 13న నాగార్జున సాగర్ పై ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య ఇలాంటి గొడవే జరిగింది. రెండు ప్రభుత్వాలు పంతానికి పోవడంతో నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. అప్పట్లో తెలంగాణ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఏపీ అధికారులు కుడిగట్టు క్రస్ట్‌గేట్ల స్విచ్‌రూమ్ తలుపులు పగలగొట్టారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. డ్యామ్ 13వ గేట్ వరకు ఆక్రమించుకున్న ఆంధ్రా పోలీసులు కుడి కాలువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో ప్రస్తుతం నీటినిల్వ 522 అడుగులకు చేరింది. నీటి విడుదల ఇలాగే కొనసాగితే ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి చేరే అవకాశం ఉన్నది. ఇప్పటి వరకు సుమారు 4 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ విడుదల చేసుకున్నది. మరో 12 అడుగుల మేర నీటిని విడుదల చేస్తే డెడ్ స్టోరేజీకి చేరుతుందని అధికారులు తెలిపారు. నాగార్జునసాగర్ డ్యామ్‌పై బుధవారం రాత్రి నుంచి ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. ఏపీ ఇరిగేషన్ అధికారులు సుమారు 500 మంది పోలీసులతో బుధవారం అర్ధరాత్రి ఆంధ్రా ప్రాంతం వైపు ఉన్న ఎంట్రెన్స్ నుంచి డ్యామ్‌పైకి ప్రవేశించ డానికి ప్రయత్నించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు.

# భారాస అప్రజాస్వామిక విధానాలే పార్టీ ఓటమికి కారణాలా?



సీహెచ్. వి ప్రభాకర్ రావు,
సీనియర్ జర్నలిస్ట్,
9391533339

**ఎమ్మెల్యేల ఆర్థిక దాహం, దందాలే ప్రజలను పార్టీకి దూరం చేసాయా ?**

తెలంగాణ రాజకీయాల్లో 2023 శాసన సభ ఎన్నికలు అను కోని, తిరుగులేని మారలులను తెను న్నాయని ఇప్పటి వరకు వెలువడిన ఎగ్జిట్ పోల్స్ వెల్లడిస్తున్నాయి. ముఖ్యమంత్రిగా, తెలంగాణ రాష్ట్ర సాధకునిగా తెలంగాణ ప్రజలలో ఎంతో గొప్ప నాయకునిగా పేరున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఈ ఎన్నికల్లో తన పార్టీ భారతీయ రాష్ట్ర సమితిని అధికారంలోకి తేవడంలో పూర్తిగా విఫలం అవుతున్నట్లు స్పష్ట అవుతుంది. ఇప్పటికీ వ్యక్తిగతంగా ఎక్కువ మంది కోరుకొనే ముఖ్యమంత్రి గా అన్నీ సర్వేలలో నిలిచినా, గ్రామీణ ప్రాంతాల ప్రజల నుండి భారతీయ రాష్ట్ర సమితి పూరం అవుతు న్నట్లు తెలుస్తుంది. తెలంగాణలో కెసిఆర్ ఓడిపోవడం లేదు. ఎన్ని టీవీలు ఎన్ని ప్రచారాలు చేసినా, ఆయన పట్ల తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఆయన పట్ల నమ్మకంతో ఉన్నారు. ఆయనకు వోటు వేశారు. కానీ ప్రజాస్వామ్య విలువలు కొరవడడం, ప్రజలకు అందుబాటులోనే నాయకత్వం, ముఖ్యమంత్రి ని కలవడం తమకే సాధ్యం కాదని ఎమ్మెల్యే లు, మంత్రులు చేసిన ప్రచారమే ప్రజలను భారతీయ రాష్ట్ర సమితిని ప్రజలకు దూరం చేసింది. ఈ ఎన్నికలలో బీ ఆర్ ఎస్ అధికారాన్ని కోల్పోవడం అంటూ జరిగితే అధి పూర్తిగా పార్టీ శాసన సభ్యుల ప్రవర్తన, మంత్రుల ప్రకటనల తీరు, స్థానికంగా వారి ఆర్థిక దోపిడి, భూ కబ్జాలు, దం డాలే ప్రధాన కారణాలుగా చెప్పు కోవాలి పరిశీలకులు భావిస్తున్నా రు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ లో తిరుగులేని శక్తిగా ఉన్న కల్వ కుంట్ల చంద్ర శేఖర్ రావు కరిష్మా, ఒక్కసారిగా పాతాళానికి పడిపోడానికి ఆయన తన శాసన సభ్యులకు ఇచ్చిన ఫ్రీ హ్యాండ్, నాయకులతో, ప్రజా సంఘాల నాయకులతో, మేధావులతో దూరంగా ఉండడమే ప్రధాన కారణంగా ప్రజలు ఈ ఎన్నికల సమయంలో వెల్లడించారని చెప్పుకొంటున్నారు. ప్రభుత్వంలోని అవినీతి కన్నా, కనీస ప్రజాస్వామ్య విలువలను పాటించక పోవడమే కెసిఆర్ పట్ల ప్రజలలో వ్యతిరేకత పెరగడానికి కారణంగా చెప్పుకొంటున్నారు.



## క్షేత్ర స్థాయిలో ప్రజలకు దూరం అయిన ఎమ్మెల్యేలు

క్షేత్ర స్థాయి నాయకులతో, శాసన సభ్యులు సఖ్యతగా ఉండడానికి బదులుగా నియోజకవర్గ రాజులుగా వ్యవహరిస్తూ, గ్రామ స్థాయి అధికారి నియామకం నుండి, జిల్లాయధికారి వరకు అన్నీ విషయాలలో ఎమ్మెల్యే జోకయాన్ని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సహాయ, ఇతర ప్రజా నాయకులు మౌనంగా ఇన్నాళ్ళూ భరించి, తగిన అవకాశం కోసం ఎదిరి చూశారని విమర్శకులు బావిస్తున్నారు. శాసన సభలో సమావేశాల్లోని చర్చాలలో చురుకుగా పాల్గొని, నియోజక వర్గ సమస్యల పట్ల సభ ద్రశతిని ఆకర్షించి, అధిక నిధులు సాధించుకోవాల్సిన శాసన సభ్యులు, ప్రతిరోజు ఉదయం గ్రామాల్లో దర్శనం ఇవ్వడం కూడా కొంత వ్యతిరేక ప్రహావం చూపినట్లు గ్రామాస్థాయి నాయకులు చెప్పుకొంటున్నారు. ముఖ్యమంత్రి తో పాటు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, శక్తివంతుడైన మున్సిపల్, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీరు కూడా నాయ కులలోనే కాకుండా ప్రజలలో కూడా పార్టీపట్ల వ్యతిరేకత పెరగడానికి దోహదపడిందనేది పార్టీ వర్గాల భావన. పారిశ్రామిక వేత్తలతో, రియల్టర్ తో ఆయన సన్నిహితంగా ఉండడం, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడా ఆయన బాలహీనతలుగా చెప్పుకోవచ్చు. అలాగే పబ్లిక్ సర్వీస్ కమీషన్ లో జరిగిన అవకటవకాలపట్ల, ఆంధ్ర ప్రదేశ్ లో చంద్రబాబు అరెస్ట్ పట్ల కేటీఆర్ వివాహరించినతీరు, చేసిన ప్రకటనలు యువకులలో, నిరుద్యోగులలో వ్యతిరేకతను పెంచాయని, ఆయన ఒక ప్రజా నాయకునిగా కాకుండా, ఒక కార్పొరేట్ సంస్థ అధినేతగా వ్యవహేయించి నట్లుగా ఉందనే విమరరశాలు ఉన్నాయి.

## ప్రజాస్వామ్య విలువలను అణచివేయడం కారణాం కాదా ?

వీటన్నిటికి తోడు, గత పదేళ్ళలో తెలంగాణ పౌరసమాజం పట్ల, ప్రజా ఉద్యమ నాయకుల పట్ల, కవులు, రచయితలు, మేధావుల పట్ల కెసిఆర్, కేటీఆర్ ఇతర నాయకులు ప్రదర్శించిన నిర్లక్ష్య దొరణీ ప్రజలలో అనేక ప్రశ్నలకు తావిచ్చింది. తెలంగాణ ఉద్యమకాలంలోనే కాకుండా, గత 70 సంవత్సరాలుగా తెలంగాణలో పౌర హక్కుల కొరకు, ప్రజాస్వామ్య విలు వలను కాపాడడానికి కృషిచేస్తున్న ఉద్యమకారుల, నాయకుల పట్ల వ్యవ హరించిన తీరు, కొంత మంది మేధావులుగా చెప్పుకొనే వారిని, కవులలో, కళాకారులలో వర్గాలుగా విభజించి, ప్రజాస్వామ్య విలువల కొరకు పాటు పడే వారిని నిరాదరణకు గురిచేయడం ప్రధానంగా విద్యాధికులలో వ్యరతిరేకట పెంచించండి మొదటినుండి చెప్పుకొంటున్నారు. కాంగ్రెస్, తెలుగదేశం పార్టీ ప్రభుత్వాల కాలంలో మాత్రం ఈ వర్గాల వారికి ఏమైనా ప్రత్యేకటలు ఉన్నాయా అంటే, అప్పుడు కూడా వీరిపట్ల ప్రభుత్వాలు ఏమంత గొప్పగా వ్యవహరించలేదు. కానీ ప్రజాస్వామ్య విలువల కొరకు కనీస ప్రచారం చేసుకొనే స్వేచ్ఛ, సమావేశాలు,సభలు నిర్వహించుకొనే స్వేచ్ఛ ఉండేదని, ఈ పదేళ్లల్లో ఆ స్వేచ్ఛ కోల్పోవడమే ప్రధాన కారణంగా మేధావులు అందరూ ఈ ప్రభుత్వ తెరును ఎండగట్టారని విమర్శకులు భావిస్తున్నారు. వీరంతా ప్రభుత్వ పునరావాసాన్ని కోరుకో కున్నా, కనీసం మాట్లాడితే, ముత్యాలు రాయిలపోతాయన్న తీరులో వ్యవహరించడమే కాకుండా, తామే అసలైన తెలంగాణ సాహిత్య, కళారంగాలకు ప్రతీక అనే రీతిలో వ్యవహరిస్తూ, ఇతరులను కించపరిచే విధంగా వ్యవహరించడంతో, ఆయావర్గాలు పూర్తిగా ఈ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాయి. ప్రజలలో ఉంటూ, ప్రజల సమస్యలను ప్రతిరోజు ప్రత్యక్షంగా చూసే సామాజిక కార్యకర్తలను, సామాజిక సేవే చేసే పలువురితో పాటు,ప్రజల పట్ల నిలబడి వారి సమస్యలకు అక్షర రూపం ఇచ్చే కవులు, రచయితలు, కళాకారుయాలకు సరియైన గౌరవం, స్థానం కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయి, వండిమాగదులతో తమ కోటరీ ఏర్పాటు చేసుకోవడమే దీనికి ప్రధాన కారణం. ఒక సామాన్యుడు, ఎంత గొప్ప నాయకునిగా ఎదిగినా, ప్రజాస్వామ్య వాతావరణం ఉన్నపుడే ఆయన ప్రయాణం సులభంగా, చురుకుగా, వేగంగా సాగుతుందని, ప్రజాస్వామ్య విలువలను కాదని ఎంతో గొప్పగా చెప్పుకొన్నా, ఎన్ని మంచి పనులు చేసినట్లుగా ప్రచారం చేసుకొన్నా, ప్రజలు అవకాశం దొరికినపుడు ప్రజలు తామే నిజమైన అధికార పీఠం అని తెలియజేపుతారు. చరిత్ర దీనికి సాక్ష్యం. ప్రజలను ఎవ్వరూ అన్నివేళలా నమ్మించలేరు. మోసం చేయలేరు.

prajamantalau daily pages (01-12)_times of varha main (13-2).qxd 12/2/2023 12:41 AM Page 4



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ ర్యాలీ






**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ముల్కనూర్ లోని ఏకేవీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడళ్లలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది మందులు లేని రోగ మని, నివారణ మాత్రమే మార్గమని సూచించారు. విద్యార్థి దశలోనే ఎయిడ్స్ పై అవగాహన ఉంటే ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు రూ. 25,116 విరాళం



**కొడిమ్యాల డిసెంబర్ 01 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రములోని పునర్నిర్మాణం జరుగుచున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు కొడిమ్యాల గ్రామానికి చెందిన కంచర్ల కార్తీక్-తేజస్వి ల కుమారుడు శ్రీయాన్ , వీరి తల్లి అంజమ్మ (తండ్రి కీ.శే. శ్రీనివాస్) జ్ఞాపకార్థం వీరి కుటుంబం శాశ్వత చందా దారులుగా 25,116/- రూపాయలు విరాళంగా అందజేశారు. విరాళం అందచేసిన దాతలకు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి మంగళశాసనములు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు. ఇట్టి విరాళం అందచేసిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరుపున భక్తుల తరుపున నిర్మాణ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.

## హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా గిరిమల వంశీ



**హుస్నాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో వార్షిక ఎన్నికలు నిర్వహించుకోవడం జరిగింది ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గిరిమల వంశీ ఉపాధ్యక్షుడిగా ఠాగూర్ మనోహర్ సింగ్ ప్రధాన కార్యదర్శిగా సుంకరి శ్రీకాంత్, కార్యదర్శిగా కవ్వ శ్రావణ్ రెడ్డి మరియు కోశాధికారిగా దొడ్ల శ్రీధర్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జాల శ్రీనివాస్, పంతం నవీన్, గౌరవ సలహాదారులు ఏగురి రవీందర్ రెడ్డి, కాశబోయిన ప్రశాంత్, బుర్ర ప్రవీణ్, హుస్నాబాద్ క్రికెట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆశపడి భంగపడ్డ హుజురాబాద్ ఓటరు

### ఉపఎన్నికతో పోల్చుకొని ఆశపడి భంగపడ్డ ఓటరు

### ఒక్కసారిగా 90% రేటును తగ్గించిన నాయకులు



**జమ్మికుంట డిసెంబరు 01 (ప్రజామంటలు):** రాజ్యాంగం కల్పించిన ప్రధానమైనటువంటి హక్కుల్లో ఓటు హక్కు అనేది పవిత్రమైనది. ఓటుకు ప్రభుత్వాలను కూల్చే శక్తి, నిలబెట్టే శక్తి కల్పించబడ్డది. ఇంతటి శక్తి ఉన్నటువంటి ఓటును నోటుతో కొనాలనుకోవడం రాజకీయ నాయకుల తప్పు, నోటుకు ఆశపడి ఓటును అమ్ముకోవాలి అనుకోవడం ప్రజల తప్పు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటరుకు అత్యధికంగా ఆశ చూపి, సాధారణ ఎన్నికలు వచ్చేసరికి 90% రేటును తగ్గించి నిరుత్సాహ పరిచిన పరిస్థితి హుజురాబాద్ ఓటర్లు ఎదుర్కొన్నారు. ఎన్నికల ముందు రోజు తలుపులు తెరుచుకొని ఇంటిముందు లైట్లు వేసుకొని ఎవరు వస్తారా అంటూ ఎదురుచూసిన ఓటరుకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యే టట్లు చేశారు నాయకులు. ఒక్కసారిగా 6వేల రేటును, 500 కు తగ్గించేసరికి ఓటర్లు దిక్కుతోచని పరిస్థితులలో గులుగుకుంటూ, తిట్టుకుంటూ, నిరుత్సాహం తో ఓటేసిన పరిస్థితి హుజురాబాద్ ఓటర్లకు ఏర్పడింది. ఏది ఏమైనా ఎన్నికల్లో డబ్బు పంచడం మద్యం పంపిణీ చేయడం చట్ట విరుద్ధమైనటువంటి పని, వీటికి ఆశపడి భంగపడడం అనేది కూడా మూరు?డి లక్షణంగా చెప్పుకోవచ్చు. స్వచ్ఛమైన సమాజం కోసం, మెరుగైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కును ఓటరు స్వచ్ఛందంగా వినియోగించుకొని ఓటు వేసినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# ధర్మపురిలో 79.47 శాతం పోలింగ్..

## ఎవరికి అనుకూలమో??

(రామ కిష్టయ్య సంగన భట్ల)




**ధర్మపురి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** గత ఎన్నికలతో పోలిస్తే ధర్మపురి నియోజకవర్గంలో ప్రస్తుత సాధారణఎన్నికలో పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం నిర్వ హించిన ఎన్నికలలో గత రికార్డులను చెరిపి వేస్తూ, 79.47% నమోదైంది. ధర్మపురి నియోజకవర్గంలో 1,11,172 మంది పురుషులు, 1,15,702 మంది మహిళలు మొత్తం 2,26,880మంది ఓటర్లుండగా, గురువారం నాటి పోలింగ్ లో అనూహ్యంగా 83,567మంది పురు షులు, 95,704 మంది మహిళలు మొత్తం 1,79,271మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

### పోలింగ్ ముగిసింది... లెక్కింపు మిగిలింది...

### గణాంకాలతో అభ్యర్థులు బిజీ...

తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. రీపోలింగ్ అవసరం లేనందున ఇక ఓట్ల లెక్కింపు మిగిలింది. ఈనెల 3న చేపట్టనున్న లెక్కింపు, ఫలితాల కోసం ఈసారి ఎక్కువ సమయం లేక, ఇక రెండు రోజులే ఉండడంతో పోటీ చేసిన అభ్యర్థులు, వారి అనుచర గణాలు తమకు రానున్న ఓట్ల గురించి కాకి లెక్కలతో కుస్తీలు పడుతూ కాలక్షేపం చేస్తు న్నారు. జిల్లాలో పలు విధ ప్రత్యేకతలను సంతరిం చుకుని, ఇరువురు మాజీ అమాత్యులు జువ్వాడి రత్నాకర్ రావు, తాడిపర్తి జీవన్ రెడ్డిల స్వస్థలాలు కలిగి, గుజ్జుల రామకృష్ణారెడ్డి, సానా మారుతిలు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ దివంగత మాజీ శాసనభ స్పీకర్ జి.నారాయణ రావు, మాజీ శాసనసభ్యులు సానా మారుతి, గుజ్జుల రామకృష్ణా రెడ్డి జన్మస్థలాలు కలిగి, ధర్మారం, వెల్గటూరు, ఎండపెల్లి, పెగడపెల్లి, గొల్లపెల్లి, ధర్మపురి, బుగ్గారం సంపూర్ణ మండలాలతో ధర్మపురి నామాంకితయై ఎస్సీ రిజర్వుడు శాసనసభా నియోజ కవర్గంలో అభ్యర్థులు వివిధ గ్రామాలలో తమకు రానున్న ఓట్ల గురించి, తమతమ కార్యకర్తల, అనుచరుల ద్వారా నివేదికలు పొంది గణాంకాలతో లెక్కలు కట్టడంలో తనమునకలై ఉన్నారు. షెడ్యూల్డు కులాల కేటగిరీకి స్థిరీకరించబడిన ధర్మపురి సెగ్మెంట్ కు జరిగిన నాలుగవ ఎన్నికలలో ప్రధాన పార్టీలకు చెందిన ధర్మపురి సిట్టింగ్ శాసనసభ్యుడు కొప్పుల ఈశ్వర్ (తెరాస), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), సోగాల కుమార్ (భారతీయ జనతా పార్టీ) తోపాటు మొత్తం 15మంది అభ్యర్థులు ప్రస్తుతం ధర్మపురి శాసనసభా స్థాన అభ్యర్థులుగా పోటీ చేశారు. ధర్మపురి నియోజకవర్గం ఏడు సంపూర్ణ మండలాలతో రూపు దిద్దుకోగా, ప్రధాన పార్టీల అభ్యర్థులు గత ఎన్నికలలో పోటీపడిన, పాతవారే కావడం విశేషం. ప్రధానంగా ఈశ్వర్, లక్ష్మణ్ కుమార్ల మధ్యే తీవ్ర పోటీ నెలకొంది. ఏడు మండలాలో ఓటర్లు ఏఏ అంశాలకు ప్రభావితులైనారో, ఏ అభ్యర్థికి ఏ ప్రాతిప దికపై ఓటు వేశారో, వారిపై ప్రభావం చూపిన అంశాలు ఏమిటో అర్థంకాక, ఓటర్ల మనోభావాలు ఏమాత్రం బహిర్గతం కాక, ఓటర్ల నాడి ఏవిధంగా ఉంటుందో ఏమాత్రం అంతుచిక్కని స్థితిలో తమశక్తి యుక్తులను ఫణంగా పెట్టి రణరంగంలో కాలుదువ్విన అభ్యర్థులు ఓటింగ్ సరళిని విశ్లేషిస్తూ, చేసిన లెక్కలే చేస్తూ, తలలు పట్టుకుంటున్నారు. తాము ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఆదరణ చూపుతున్నారని భావించిన అభ్యర్థులంతా ఆదరణ ఓట్లుగా మారిందో లేదోనని ఆరా తీస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధి, వైఫల్యం, సానుకూలత, వ్యతిరేకత, సానుభూతి, ప్రధాన ప్రచారాంశాలుగా మారిన వేళ, ప్రధాన ప్రత్యర్థులైన ఈశ్వర్, లక్ష్మణ్ కుమార్లు ఓటింగ్ సరళిని విశ్లేషింప చేస్తూ, గెలుపుపై ఎవరికి వారే ధీమాతో ఉన్నారు. అమీ తుమీ తేల్చుకునేందుకు తమ అమ్ముల పొదల లోగల అస్త్రాలను వినియోగించిన వేళ... ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకం కాగా, అభ్యర్థులు, వారి మద్దతు దారులు, కార్యకర్తలు, ప్రధానంగా బంధు గణం వివిధ అంశాల ఆధారంగా తమకు రానున్న ఓట్ల గురించి విశ్లేషించడంలో నిమగ్నమై ఉన్నారు.

## ఘనంగా కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి



**సికింద్రాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** తెలంగాణ మలి ఉద్యమంలో తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని శుక్రవారం సిటీలో పలు చోట్ల తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ లో నిర్వహించిన కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులు అమరుడు కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారు అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు, ముదిరాజ్ సంఘ నాయకులు పిట్ల నగేశ్, పొట్లకాయల వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది శ్రీనివాసరాజు, సంపత్, సతీష్, నర్సింగ్, వరుణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పర్యాటక భవన్‌లో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్,డిసెంబర్ :** తెలంగాణ పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కంప్యూటర్లు, ముఖ్యమైన ఫైల్స్ వంటివి అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనపై సీపీఐ నేత నారాయణ స్పందించి.. ఘటనపై అనుమానం వ్యక్తం చేశారు. హైలెవెల్ ఎంక్వయిరీ చేయాలని సూచిం చారు. హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని తెలంగాణ పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఉన్న అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లో మంటలు చెలరేగాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి అక్కడి భద్రతా సిబ్బంది సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బంది ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని ఫైల్స్, ఫర్నీచర్, కంప్యూటర్లు అగ్నికి ఆహుతయ్యాయి. అదే విధంగా మంటలు చెలరేగినప్పుడు కార్యాలయం కింద ఉన్న రెండు ఇన్నోవా కార్లపై అగ్ని కీలలు పడటంతో అవి కూడా పూర్తిగా కాలిపోయాయి. ఎన్నికల కోడ్ ఉల్లఘించిన పర్యాటక శాఖ ఎండీ మనోహర్?రావును ఇటీవలే ఎన్నికల కమిషన్ సస్పెండ్? చేసింది. దీంతో ఈ ఘటన ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగపోయినా భారీగానే ఆస్తి నష్టం జరిగినట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. నారాయణగూడ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. కావాలనే ఎవరైనా నిప్పు పెట్టారా లేక ప్రమాదవశాత్తు జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై పలు పార్టీల నేతలు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన సీపీఐ నేత నారాయణ : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయానికి వెళ్లి అగ్ని ప్రమాదం జరిగిన మొదటి అంతస్తును సందర్శించి పరిశీలించారు. అనంతరం ఈ అగ్ని ప్రమాదం ఉద్దేశపూర్వకంగా మాత్రమే జరిగినట్లు ఆయన అభిప్రాయపడ్డారు. అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని కీలకమైన ఫైల్స్ ఈ ప్రమాదంలో అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారుతుందనే కారణంతోనే ఈ ప్రమాదాన్ని సృష్టించినట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి బాగోతం బట్టబయలు కాకుండా కుట్ర చేస్తున్నారని, ఇటీవల పర్యాటక శాఖ ఎండీ మనోహర్‌రావు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఊడిగం చేయడం వల్లే ఎన్నికల కమిషన్ ఆయనను సస్పెండ్ చేసినట్లు గుర్తు చేశారు. ఈ ప్రమాదంలో ఆయన ప్రమేయంపై కూడా విచారణ చేయాలని నారాయణ కోరారు. అలాగే ఘటనపై హైలెవెల్ ఎంక్వయిరీ వేయించాలని, అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.




## నేటి ఎగ్జిట్ పోల్స్ కు ప్రామాణికత లేదు

### ఎగ్జిట్ పోల్స్ ఎగ్జాక్ట్ పోల్స్ కాదు.. పీపుల్ పల్స్ ని బట్టి ఎగ్జిట్ పోల్స్

### ఎవరికి అంతుపట్టని ఎగ్జిట్ పోల్స్

(కాశిరెడ్డి ఆదిరెడ్డి)



**భీమదేవరపల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** ఒకప్పుడు ఎన్నికలకు ముందు ఎన్నికలు జరిగిన తర్వాత కొన్ని ప్రముఖ సంస్థలు మాత్రమే ఎగ్జిట్ పోల్స్ నిర్వహించేవారు. వారు ఒక ప్రామాణికతతో డమ్మి బ్యాలెట్ ద్వారా, ప్రజల అభిప్రాయం ద్వారా వివరాలు సేకరించి ఎగ్జిట్ పోల్స్ నిర్వహించేవారు. ఈ క్రమంలో కూడా ఒక్కొక్కసారి ఓటర్ సంస్థకు తన అభిప్రాయాన్ని చెప్పి, ఓటింగ్ సమయానికి తన మనసు మార్చుకున్నప్పుడు ఎగ్జిట్ పోల్స్ లో తేడాలు వచ్చేవి. అయినప్పటికీ కొంత మేరకు ఖచ్చితత్వం ఉండేది. కానీ నేటి సాంకేతిక పరిజ్ఞాన యుగంలో ఆన్లైన్, ఇంటర్నెట్ సదుపాయంతో ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో వివిధ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాల నుంచి సమాచారం సేకరించి ఓటింగ్ శాతాన్ని బట్టి గెలుపు, ఓటములు అంచనా వేస్తారు. కొసమెరుపు ఏమిటంటే ప్రముఖ ఆరా మస్తాన్ అనే ఎగ్జిట్ పోల్స్ సంస్థ అసలు ఎగ్జిట్ పోల్స్ చేయడం సాధ్యం కాదు. ఇవన్నీ ప్రి పోల్ సర్వేలే అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పింది.

## కౌంటింగ్ సెంటర్ వద్ద జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు

### పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్



**హుస్నాబాద్ డిసెంబరు 01 (ప్రజామంటలు):** సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజీలో డిసెంబరు 03న అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున గ్రామాలలో పట్టణాలలో మండలాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా నిష్పక్షపాతంగా అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు గాను ఆదివారం నుండి ఉదయం 6:00 సోమవారం ఉదయం 6 గంటల వరకు 144 సి.ఆర్.పి.సి. సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... కౌంటింగ్ సెంటర్ వద్ద, జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు. నలుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దు. పార్టీ జెండాలు, పార్టీ కండువాలు, గుర్తులు, ప్లే కార్డ్స్ ధరించవద్దు ప్రదర్శించవద్దు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదు పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదు. విజయోత్సవ ర్యాలీలు సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలి. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఇంటికి చేరిన 'సికిరి తిరుపతి' మృతదేహం

### మూడు రోజుల్లోనే మృతదేహం ఇంటికి..




**గొల్లపెల్లి డిసెంబర్ 01 (ప్రజామంటలు):** మస్కట్ ఆక్సిడెంట్ లో మృతి చెందిన గొల్లపెల్లి మండల రాఘవపట్నం వాసి 'సికిరి తిరుపతి' మృతదేహం. మృతదేహాన్ని స్వదేశానికి రప్పించడానికి కంపెనీ యాజమాన్యం, కంపెనీ, తోటి మిత్రులు, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ఎన్నారై సెల్ కన్వీనర్ టిపిసిసి డా. షేక్ చాంద్ పాషా, ఎన్ఆర్ఐ సెల్ సెక్షన్ ఆఫీసర్ చిట్టి బాబు, తమ్ముడు ఆంజనేయులు ఎంతో సహకరించారు. మూడు రోజుల్లోనే ఇంటికి మృతదేహం చేరడానికి కంపనీ యజమాని, డా. షేక్ చాంద్ పాషా ఎంతగానో సహకరించారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకత మార్పుకు సంకేతం

### రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి డిసెంబర్ 01 (ప్రజామంటలు) :** అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ సరళిని పరిశీలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకత ఓటర్లలో స్పష్టంగా కనిపించిందని, అదే మార్పుకు సంకేతమని మాజీ జడ్పీ చైర్మన్, ప్రస్తుత జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ధర్మపురి క్షేత్రం లో శుక్రవారం మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ...గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ సరళిని పరిశీలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకత ఓటర్లలో స్పష్టంగా కనిపించిందని తెలిపారు. అవినీతి మయమైన కేసీఆర్ ప్రభుత్వం పాలనపై విసుగు చెందిన తెలంగాణ ప్రజలు మార్పును కోరారని అదే సమయంలో ఆరు గ్యారెంటీ పథకాలు ప్రకటించిన కాంగ్రెస్ పై ప్రజలు విశ్వాసం ప్రకటించారని అన్నారు. వరుస ఓటముల పాలైన తమకు ధర్మపురి ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలనుకున్నారని, ప్రతీ గ్రామంలో తనకు సంపూర్ణ మద్దతు లభించిందని తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా కొప్పుల ఈశ్వర్ రెవెన్యూ డివిజన్, బస్ డిపో, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేక పోయారని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన ధర్మపురికి శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించలేదని విమర్శించారు. తనను ఓడించే క్రమంలో కోట్ల రూపాయలు పంపిణీ చేశారని అడ్లూరి ఆరోపించారు. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దని ప్రజలు తిరగబడటంతో తోక ముడిచారని, ఇక ధాన్యం కొనుగోలు లో మిల్లర్లు క్వింటాలుకి 10 కిలోలు కటింగ్ చేస్తుంటే ఈశ్వర్ తోపాటు బీఆర్ఎస్ నాయకులు చోద్యం చూశారని, వీటనింటీ ఫలితం ఎన్నికల ఫలితాలలో ప్రభావం గణనీయంగా చూపనుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సర్పంచ్ తోపాటు 150 మందిని ఓటర్ల జాబితా నుంచి అధికారులు గల్లంతు చేశారని, పారదర్శకంగా ఉండాల్సిన అధికారులు ఈవిధంగా చేయడం తగదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీ లు తప్పకుండా అమలు చేస్తామని, ఈ ప్రాంత సమస్యలను పరిష్కరిస్తామని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటానని, ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలోని సమస్యలను పరిష్కరిస్తానని ధర్మపురి దైవం శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆశీస్సులు, నియోజకవర్గంలోని ప్రజల దీవెనలతో ఈ నెల 3న ప్రకటించనున్న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో విజయం తనదేనని అడ్లూరి పేర్కొన్నారు. గొల్లపెల్లి, వెల్గటూర్ పార్టీ మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, నాయకులు వేముల రాజు, చిలుముల లక్ష్మణ్,కస్తూరి శ్రీనివాస్, సింహారాజు ప్రసాద్, రాందేని మొగిలి పాల్గొన్నారు..

# కాంగ్రెస్, బిజెపి కుట్రలను ప్రజలు తిప్పి కొట్టారు

### చివరిగా నమోదైన పోలింగ్ బీఆర్ఎస్ కే

### బీఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి



**హుజురాబాద్ డిసెంబర్ 01 (ప్రజామంటలు):** శాసనసభ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ బిజెపి పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఓటర్లు మాత్రం టిఆర్ఎస్ పార్టీకి సీఎం కేసీఆర్ కు మాత్రమే అండగా నిలిచి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని వీఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అయినా పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఓటమి భయంతో బిజెపి అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్ అధికార పార్టీపై ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. డబ్బులు మద్యం పంచింది బిజెపి కాంగ్రెస్ వాలేదని సాయంకాలం వరకు ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని కుట్ర చేస్తే ప్రజలు ఒక్కసారిగా పోలింగ్ సెంటర్లకు వెళ్లి తమ వ్యతిరేకతను ఓటు రూపంలో కాంగ్రెస్ బిజెపిలకు చూపించారన్నారు. బిజెపి అభ్యర్థి ఈతల మేక వన్నె పులిలా వ్యవహరించి దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా నీతులు చెప్పడం సరికాదన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఓటమి భయంతోనే సాయంత్రం పలు పోలింగ్ కేంద్రాల వద్ద బిజెపి నాయకులు నిస్సిగ్గుగా డబ్బులు పంచారని ఎలాగైనా గెలవాలని అడ్డదారులు తొక్కింది వాస్తవం కాదని ఆయన ప్రశ్నించారు. కొన్ని మీడియా ఛానల్లో సోషల్ మీడియాలో టిఆర్ఎస్ కాంగ్రెస్ కలిసిపోయాయని దుష్ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ది పొందాలని భారీ కుట్రకు తరలిపోయింది బిజెపి అని ఆయన ఆరోపించారు. కానీ సదరు టీవీ ఛానల్ మాది కాదని, ఛానల్ లో అలాంటి ప్రచారం చేసిన దానిలో వాస్తవం లేదని వివరణ ఇచ్చుకునేంతవరకు వెళ్ళింది అంటే దానికి బిజెపి నేతలేనని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో చాలా చోట్ల బీజేపీ నాయకులు అక్రమాలకు పాల్పడే ప్రయత్నాలు చేశారని నిస్సిగ్గుగా ఓటర్లకు నాయకులకు డబ్బులు పంచడం మద్యం పెంచడం నియోజకవర్గం ప్రజలు గ్రహించారని తెలిపారు అధికార వీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం ప్రజలు గ్రహించాలన్నారు. పెరిగిన పోలింగ్ శాతంతో టిఆర్ఎస్ కు మెజార్టీ ఖాయమని గెలుపు పై నమ్మకం బిజెపి నాయకులకు ఉంటే ఫేక్ వార్తలు ఎందుకు ప్రచారం చేస్తున్నారు అని కౌంటింగ్ వర్క్ ఎందుకు ఆగడం లేదు అని రాజలింగారెడ్డి ప్రశ్నించారు..!? రేపు బిజెపికి దిమ్మతిరిగే తీర్పు ప్రజలు హుజురాబాద్ నియోజకవర్గం ఏడుసార్లు గెలిచిన ఈటల ఇక రాజకీయ సన్యాసం తీసుకోవాల్సి వస్తుందని అసహనంతో తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు సీరియల్ కిల్లర్..

### 6 నెలల్లో 9 మంది మహిళల హత్య..

### సీరియల్ కిల్లర్ కోసం పోలీసుల గాలింపు

**బరేలీ,డిసెంబర్1:** ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు సీరియల్ కిల్లర్ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. మహిళల్ని టార్గెట్ చేస్తూ హత్యలకు పాల్పడుతున్న వ్యక్తి కోసం వెతుకుతున్నారు.ఈ ఏడాది జూన్ నుంచి బరేలీలో ఆరు నెలల వ్యవధిలో 9 మంది మహిళలు హత్యలకు గురయ్యారు. ఒంటరి మహిళలే టార్గెట్ అవుతుండటంతో మహిళలు ఎవరూ కూడా ఒంటరిగా బయటకు వెళ్లొద్దని పోలీసులు సూచనలు జారీ చేశారు. ఈ హత్యల నేపథ్యంలో యూపీ పోలీసులు పలు ప్రాంతాల్లో నిఘాను పెంచారు. ప్రయాణికులను తనిఖీ చేస్తున్నారు. నగరంలోని షాహి, ఫతేగంజ్ వెస్ట్ మరియు షీష్‌గఢ్ ప్రాంతాలలో గత కొన్ని నెలల్లో చాలా కేసులు నమోదయ్యాయి. హత్యలకు గురవుతున్న మహిళలందరూ.. 50-65 ఏళ్ల వయసులో ఉన్నట్లు గుర్తించారు. మహిళలందర్ని గొంతులు కోసి చంపారని, వారి మృతదేహాలు పొలాల్లో కనిపించాయని పోలీసులు తెలిపారు. అయితే హత్యకు ముందు మహిళలపై దోపిడి కానీ అత్యాచారం, లైంగిక వేధింపులు జరగలేదని పోలీసులు గుర్తించారు. నగరంలోని స్థానికులు అవసరమైతే తప్పా తమ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పోలీసులు చెప్పారు. హత్యకు గురైన మహిళల్లో ఒకరి కుమార్తె..55 ఏళ్ల తన తల్లి పొలానికి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. మరుసటి రోజు చెరుకు తోటలో సదరు మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. సీరియల్ కిల్లర్‌ని పట్టుకునేందుకు 8 మంది అధికారులతో స్పెషల్ టీంను ఏర్పాటు చేశారు. బరేలీలో రాత్రి సమయంలో పెట్రోలింగ్ పెంచారు. హత్యలకు గురైన కొంతమంది మహిళల పోస్ట్‌మార్టం రిపోర్టు గురించి ఎదురుచూస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

# రౌడీవేర్ బ్రాండ్‌లో రష్మిక



సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోన్న భామల్లో టాప్‌లో ఉంటుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా. పుష్ప సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న రష్మిక కొన్ని రోజులుగా నెట్టింట డిఫరెంట్ గెటప్స్‌లో కనువిందు చేస్తుందని తెలిసిందే. దీనిక్కారణమేంటో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రణ్ బీర్ కపూర్ టైటిల్ రోల్‌లో నటించిన యానిమల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది రష్మిక మందన్నా. రష్మిక మందన్నా, విజయ్ దేవరకొండ క్రేజీ కాంబో గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో హిట్ పెయిర్‌గా నిలిచిన ఈ ఇద్దరు.. ఆఫ్ స్క్రీన్‌లో కూడా మంచి అనుబంధాన్ని కొనసాగిస్తారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. విజయ్ దేవరకొండ ఫ్యామిలీతో కూడా సూపర్ బాండింగ్ కొనసాగిస్తుంది రష్మిక. కాగా ఎప్పటికప్పుడు నెటిజన్లు, మూవీ లవర్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారు రష్మికా-విజయ్ దేవరకొండ. విజయ్ దేవరకొండ హోం బ్రాండ్ రౌడీ వేర్ (ఖీనీలిటా లి।జీస)కు మార్కెట్‌లో ఏ రేంజ్‌లో పాపులారిటీ ఉంటుందో తెలిసిందే. ఇప్పుడిదే రౌడీ వేర్‌లో కనిపించి నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది రష్మిక .స్టైలిష్ బ్లాక్ గాగుల్స్ పెట్టుకున్న రష్మిక మందన్నా రౌడీ వేర్ బ్రాండ్ హుడీ వేసుకొని.. ఎయిర్‌పోర్టులో నుంచి వస్తున్న విజువల్స్ హల్ చల్ చేస్తున్నాయి. రష్మిక మందన్నా.. ఏంటీ సంగతి అంటూ తెగ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు. రణ్‌బీర్‌కపూర్ అవార్డు విన్నింగ్ పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టేశాడని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. ఇక తన పాత్రకు పోసే రష్మిక మందన్నా ఎప్పటిలాగే గీతాంజలి సింగ్ పాత్రలో జీవించేసిందని అంటున్నారు సినీ జనాలు. రష్మిక మందన్నా ప్రస్తుతం పుష్ప ది రూల్‌లో నటిస్తోంది. మరోవైపు ఫీ మేల్ సెంట్రిక్ కథాంశంతో సినిమా కూడా చేస్తోంది. ఈ సినిమాకు రెయిన్ బో టైటిల్ ఫిక్స్ చేశారు. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌కు శాంతరూబన్ దర్శకత్వం వహిస్తున్నాడు. డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.ఆర్ ప్రభు, ఎస్.ఆర్ ప్రకాష్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరణ్ సంగీతం అందిస్తున్నాడు.

# వైట్ లంగ్ సిండ్రోమ్..

### ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తున్నకొత్త బ్యాక్టీరియా

### మూడు నుంచి 8 ఏళ్ల వయసున్న పిల్లలపై ప్రభావం

**న్యూఢిల్లీ,డిసెంబర్:** ప్రపంచవ్యాప్తంగా మిస్టరీ వ్యాధి విస్తరిస్తోంది. 'వైట్ లంగ్ సిండ్రోమ్' అని పిలువబడుతున్న బ్యాక్టీరియా, న్యూమోనియా కొత్త వ్యాప్తిగా చెప్పబడుతోంది. ఇప్పటికే ఈ వ్యాధి చైనాతో పాటు డెన్మార్క్, అమెరికా, నెదర్లాండ్స్‌లోని పిల్లలపై ప్రభావం చూపిస్తోంది. ముఖ్యంగా మూడు నుంచి 8 ఏళ్ల వయసున్న పిల్లలపై ప్రభావాన్ని చూపిస్తోంది.స్కాన్‌లలో ఉపిరితిత్తులు దెబ్బతిన్నడం కనిపించే దాన్ని బట్టి 'వైట్ లంగ్ సిండ్రోమ్ న్యూమోనియా' అనేది పేరు పెట్టారు. మైకోప్లాస్మా న్యూమోనియా వల్ల ఇది వస్తుంది. అయితే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల ఇచ్చే యాంటీబయాటిక్స్‌కి కూడా అంత సామాన్యంగా లొంగడం లేదు. డెన్మార్క్‌లో పిల్లల్లో ఈ న్యూమోనియా కేసులు అంటువ్యాధి స్థాయికి చేరుకున్నాయి. నెదర్లాండ్స్, స్వీడన్ దేశాల్లో కూడా ఇలాంటి ఇన్ఫెక్షన్లకు సంబంధించిన కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యాధి దగ్గు, తుమ్ము, మాట్లాడటం, పాడటం శ్వాస తీసుకోవడం ద్వారా వ్యాపిస్తుంది. మైనస్క్యూల్ రెస్పిరేటరీ బిందువులు ఈ వ్యాధిని ఒకరి నుంచి ఒకరికి వ్యాపించేలా చేస్తున్నాయి. అమెరికాలోని ఓహియోలోని అనేక ప్రాంతాల్లో కూడా ఈ వ్యాధి విస్తరిస్తోంది. ముఖ్యంగా ఆస్పత్రిలో చేరుతున్న పిల్లల సంఖ్య పెరగుతోంది. అయితే దీనికి ఖచ్చితమైన కారణం ఇప్పటికీ తెలియనప్పటికీ.. ఇది బ్యాక్టీరియా, వైరస్, పర్యావరణ కారకాల కలయిక వల్ల వస్తుందని నమ్ముతున్నారు.

# మానవత్వం చాటుకున్న కోరపల్లి యువకులు



**జమ్మికుంట డిసెంబర్ 01 (ప్రజామంటలు):** గత కొంతకాలంగా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన నూతికాడి విజయ అనారోగ్యంతో బాధపడుతుండగా గమనించిన కోరపల్లి గ్రామానికి చెందిన యువకులు మానవతా దృక్పథంతో 16 వేల రూపాయలను జమచేసి శుక్రవారం రోజున ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని యువకులు తెలిపారు.

# సమసిన జలజగడం

### నాగార్జున సాగర్ జలాల విడుదల వివాదానికి తెర

### నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగింపు

### కృష్ణ వాటర్ మేనేజ్మెంట్ కు డ్యామ్ నిర్వహణ బాధ్యతలు

### సీఆర్పీఎఫ్ దళాల పరధిలో డ్యామ్ పర్యవేక్షణ



**హైదరాబాద్,డిసెంబర్1:** నాగార్జున సాగర్ జలాల విడుదల వివాదం ముగిసింది. నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగిస్తూ.. ఈ డ్యామ్ నిర్వహణను కృష్ణ వాటర్ మేనేజ్మెంట్ కు అప్పగించడంతోపాటు సీఆర్పీఎఫ్ దళాల పర్యవేక్షణకు అప్పగించాలన్న కేంద్ర హెూమ్ శాఖ కార్యదర్శి ప్రతిపాదనలకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంగీకరించాయి. నాగార్జున సాగర్ డ్యామ్ నుండి నవంబర్ 29న ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా సాయుధ దళాలను మోహరించి.. కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన సందర్భంగా వివాదం తలెత్తింది. ఈ క్రమంలో.. నేడు కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, కేంద్ర జల సంఘం, కృష్ణా రివర్ వాటర్ మేనేజ్మెంట్ బోర్డు అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, నవంబర్ 29న రాత్రి ఆంధ్రప్రదేశ్ కు చెందిన దాదాపు 500 మంది సాయుధ పోలీసులు నాగార్జున సాగర్ డ్యామ్ పైకి వచ్చి సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతో పాటు.. 5, 7 గేట్ల వద్ద ఉన్న హెడ్ రెగ్యులేటర్లను తెరిచి దాదాపు ఐదు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని పేర్కొన్నారు. తెలంగాణా శాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపీ ప్రభుత్వం చేసిన చర్య తమ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యను సృష్టించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విధమైన అతిక్రమణలు పాల్పడడం ఇది రెండవసారి అని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన ఈ చర్య వల్ల హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల.. రెండు కోట్ల ప్రజల తాగునీటి అవసరాలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని శాంతి కుమారి ఆందోళన వ్యక్తం చేశారు. 2014 నుండి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్-కో ని కొనసాగించాలని కేంద్ర హెూమ్ శాఖ కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. కాగా.. నాగార్జున సాగర్ డ్యాం పై గతంలో ఉన్న మాదిరిగానే స్టేటస్-కో కొనసాగించాలని, ఈ డ్యామ్ ను తాత్కాలికంగా కేంద్ర రిజర్వ్ పోలీస్ దళాల పర్యవేక్షణలో ఉంటుందని కేంద్ర హెూమ్ శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబోతున్నట్లు భల్లా పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు డీజీపీ అంజనీ కుమార్, నీటి పారుదల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, హెూమ్ శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, అడిషనల్ డీజీ ఎస్.కె.జైన్, ఐజి షా నవాజ్ కాశీం, నీటిపారుదల శాఖ సలహాదారు మురళీధర్, ఓ.ఎస్.డి శ్రీధర్ దేశ్ పాండే లు పాల్గొన్నారు.

# నేటి నుంచే ప్రో కబడ్డీ లీగ్ పోరు

## భారత్ - ఆస్ట్రేలియా మధ్య 4వ టీ20 మ్యాచ్‌కు అడ్డంకులు!!

భారత్ ఆస్ట్రేలియా మధ్య 4వ టీ20 మ్యాచ్ రాయపూర్‌లో జరగనుంది. ఇప్పటికే రెండు టీ20 మ్యాచ్‌లను టీమ్ ఇండియా విజయం సాధించగా.. మూడో టీ20 లో ఆస్ట్రేలియా విజయం సాధించింది. ఇక నేడు 4వ టీ20 మ్యాచ్ చతిస్గడ్‌లోని రాయపూర్‌లో జరగనుంది. రాయపూర్ లోని షాహిద్ వీరనారాయణ స్టేడియంలో సాయంత్రం ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ పై ఒక సందిగ్ధత నెలకొని ఉంది. ఈ స్టేడియంకి కట్టాల్సిన కరెంట్ బిల్లు గత 15 సంవత్సరాల నుంచి పెండింగ్ లోనే ఉంది. దీంతో ఈ మ్యాచ్ కి ఎలాంటి అంతరాయం కలుగుతుందోనని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2009 నుంచి స్టేడియంకు చెందిన కరెంట్ బిల్లు పెండింగ్‌లో ఉండటంతో స్టేడియంకు పవర్ కట్ చేశారు అధికారులు. 2009 నుంచి స్టేడియంకు సంబంధించిన కరెంటు బిల్లు అక్షరాల 3.16 కోట్ల రూపాయలు ఉంది. ఈ బిల్లును చెల్లించడంలో సంబంధిత అధికారులు విఫలం కావడంతో స్టేడియంకు పవర్ కట్ చేసేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఈ స్టేడియంలో కరెంటు సప్లై నిలిచిపోయింది. ఎప్పుడైనా మ్యాచులు స్టేడియంలో జరిగితే టెంపరరీగా జనరేటర్‌లను ఏర్పాటు చేస్తూ వచ్చింది చతిస్గడ్ క్రికెట్ అసోసియేషన్. కానీ, ఈ జనరేటర్లు కేవలం వీఐపీ బాక్సులతోపాటు గ్యాలరీ వరకు మాత్రమే ఈ సప్లై వస్తుంది. స్టేడియంలోని ఫ్లడ్లైట్లు వెలగాలంటే అదనపు జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుంది. రాయపూర్ పోలీస్ అధికారి అశోక్ తెలిపిన వివరాల ప్రకారం స్టేడియం సెక్రెటరీ ఇప్పటికే వచ్చే పవర్ కెపాసిటీని పెంచాలని దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతానికి స్టేడియంలో ఉన్న జనరేటర్ల కెపాసిటీ కేవలం 200కేవీ మాత్రమే ఉంది. దీనిని ఒక 1 వెయ్యి %ఎజ% కు పెంచుకునేందుకు అసోసియేషన్ సెక్రెటరీ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ఇంకా ఎలాంటి రిప్లై రాలేదు.

## అగౌరవపర్చాలన్న ఉద్దేశంతో అలా చేయలేదు

ఇండియాలో జరిగిన వరల్డ్ కప్ 2023 ఫైనల్ లో టీమిండియాపై ఆస్ట్రేలియా గెలిచి విశ్వ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే ఆసీస్ జట్టు వరల్డ్ కప్ ట్రోఫీ అందుకున్న తర్వాత.. తమ డ్రెస్సింగ్ రూమ్ లో ఆస్ట్రేలియా ఆటగాడు మిచెల్ మార్ష్ ట్రోఫీపై కాళ్లు పెట్టుకుని కూర్చోవడంపై ఇండియాతో పాటు ఇతర దేశాల అభిమానులు మండిపడ్డారు. ఆస్ట్రేలియా ఇలాంటి ట్రోఫీలు చాలా గెలిచినందుకు కావచ్చు.. ఇంత పొగరు. అదే టీమిండియా ఫైనల్ మ్యాచ్ లో నెగ్గితే.. అదే ట్రోఫీని తమ గుండెలపై పెట్టుకునే వారని టీమిండియా అభిమానులు ఎన్నో విమర్శలు చేశారు. ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. మార్ష్ పై భారత్ లో విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో.. మిచెల్ మార్ష్ స్పందించాడు. "నేను వరల్డ్ కప్ ను అగౌరవపర్చాలన్న ఉద్దేశంతో అలా చేయలేదని అన్నాడు. కావాలంటే వరల్డ్ కప్ ట్రోఫీపై మళ్లీ కాళ్లు పెడతానని చెప్పుకొచ్చాడు. అందులో ఎలాంటి సందేహం లేదన్నాడు. ఆ రోజున జరిగిన ఘటనపై నేనేమీ పెద్దగా ఆలోచించలేదు". అని మార్ష్ తెలిపాడు. ఈ విషయంపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరుగుతున్న విషయం తనకు ఇతరుల ద్వారా తెలిసిందన్నాడు. అందులో ఏముందని అంతలా మాట్లాడుకుంటున్నారని మిచెల్ మార్ష్ ప్రశ్నించాడు. అయితే ఈ వ్యాఖ్యలకు టీమిండియా అభిమానులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

## టీమిండియా కెప్టెన్‌గా కేఎస్ భరత్!



దక్షిణాఫ్రికా పర్యటన కోసం గురువారం బీసీసీఐ సెలెక్టర్లు జట్లను ప్రకటించారు. భారత సీనియర్ జట్టుతో భారత్-ఏ జట్టు కూడా దక్షిణాఫ్రికాలో పర్యటనలో భాగం కానుంది. ఈ పర్యటనలో భారత్-ఏ జట్టు దక్షిణాఫ్రికా-ఏతో రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడనుంది. మరోవైపు సీనియర్ జట్టుతో ఓ ఇన్‌ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడుతుంది. భారత్-ఏ జట్టుకు ఆంధ్ర వికెట్‌కీపర్, టీమిండియా ఆటగాడు కేఎస్ భరత్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. సెంచూరియన్ వేదికగా జరిగే తొలి టెస్ట్ (భారత్ - దక్షిణాఫ్రికా) మ్యాచ్‌కు ముందు భారత్-ఏ మొదటి నాలుగు రోజుల మ్యాచ్ ఆడనుంది. భారత్ - దక్షిణాఫ్రికా ఆడబోయే రెండో టెస్ట్‌కు ముందు రెండో మ్యాచ్ జరుగనుంది. తొలి మ్యాచ్ కోసం ఎంపిక చేసిన భారత్-ఏ జట్టులో సర్ఫరాజ్ ఖాన్, దేవ్‌దత్ పడిక్కల్, సాయి సుదర్శన్‌లకు చోటు లభించింది. రెండో మ్యాచ్ కోసం ఎంపిక చేసిన జట్టులో రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, నవదీప్ సైనీలు ఉన్నారు.

### తొలి నాలుగు రోజుల మ్యాచ్‌కు జట్టు:

సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, దేవదత్ పడిక్కల్, ప్రదోష్ రంజన్ పాల్, సర్ఫరాజ్ ఖాన్, కేఎస్ భరత్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్, శార్దూల్ ఠాకూర్, పుల్కిత్ నారంగ్, సౌరభ్ కుమార్, మానవ్ సుతార్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, విధ్వత్ కావరప్ప, తుషార్ దేశ్‌పాండే.

### రెండో నాలుగు రోజుల మ్యాచ్‌కు జట్టు:

సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, కేఎస్ భరత్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, ఆకాష్ దీప్, విధ్వత్ కావరప్ప, నవదీప్ సైనీ.

## 2024 టీ20 వరల్డ్ కప్‌నకు మేము ఆతిథ్యం ఇవ్వలేం : డొమినికా

నిర్ణీత సమయంలో స్టేడియం నిర్మాణ పనులను పూర్తి చేసే పరిస్థితి లేకపోవడం వల్ల వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్‌లో తమకు కేటాయించిన మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వలేమని డొమెనికా తేల్చి చెప్పింది. ప్రపంచకప్ కోసం వెస్టిండీస్ ఎంపిక చేసిన ఏడు వేదికల్లో డొమెనికా ఒకటి. ఇక్కడి విండ్సర్ పార్క్ మైదానంలో ఒక గ్రూప్, రెండు సూపర్-8 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. 'విండ్సర్ పార్క్ స్టేడియంలో అవసరమైన పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. నిర్ణీత సమయానికి మైదానాన్ని మెరుగులు దిద్దే పని పూర్తి కాదని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. అందుకే ఈ టోర్నీలో మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వకూడదని భావిస్తున్నాం' అని డొమెనికా ప్రభుత్వం తెలిపింది. అంతర్జాతీయ క్రికెట్‌కు ఆతిథ్యం ఇవ్వడంలో డొమినికాకు ఉన్న ఖ్యాతి దృష్ట్యా తాజా నిర్ణయం అందరికీ మేలు చేస్తుందని డొమినికా పేర్కొంది. అయితే ఈ విషయంపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఇంకా స్పందించలేదు. ఇక 2024 టీ20 ప్రపంచకప్‌ను కరీబియన్‌లోని 7 దేశాలైన డొమినికా, ఆంటిగ్వా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ అండ్ ది గ్రెనడైన్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాలతో పాటు అమెరికా కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. అయితే తాజాగా ఈ జాబితా నుంచి డొమినికా వైదొలగడం వల్ల టీ20 టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న కరీబియన్? దేశాల సంఖ్య 6కు చేరింది.

## గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య తొలి మ్యాచ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రొ కబడ్డీ లీగ్



10వ ఎడిషన్ ప్రారంభానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. డిసెంబర్ 2న టోర్నీ ప్రారంభం కానుంది. భారతదేశంలో, 2014లో ప్రారంభమైన ప్రో కబడ్డీ లీగ్, ఇండియన్ ప్రీమియర్ లీగ్ తర్వాత అత్యధికంగా వీక్షించిన రెండవ స్పోర్ట్స్ లీగ్‌గా పేరుగాంచింది. 2006 ఆసియా క్రీడలలో కబడ్డీ టోర్నమెంట్ ప్రజాదరణతో ప్రభావితమై, ప్రో కబడ్డీ లీగ్ ప్రారంభించారు. 2014లో ఎనిమిది జట్లతో ప్రారంభమైన ప్రొ కబడ్డీ లీగ్‌లో 2019 నాటికి పన్నెండు జట్లు ఉన్నాయి. ఇప్పుడు పదో ఎడిషన్‌కు సిద్ధమవుతున్న తెలుగు టైటాన్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య శనివారం ఓపెనింగ్ మ్యాచ్ జరగనుంది. ప్రొ కబడ్డీ లీగ్ 2023 గురించి పూర్తి సమాచారం ఇప్పుడు తెలుసుకుందాం..

### ప్రో కబడ్డీ లీగ్ 2023 షెడ్యూల్:

అహ్మదాబాద్: 2-7 డిసెంబర్ 2023, బెంగళూరు: 8-13 డిసెంబర్ 2023, పూణే: 15-20 డిసెంబర్ 2023, చెన్నై: 22-27 డిసెంబర్ 2023, నోయిడా: 29 డిసెంబర్ 2023 - 3 జనవరి 2024, ముంబై: 5-10 జనవరి 2024, జైపూర్: 12-17 జనవరి 2024, హైదరాబాద్: 19-24 జనవరి 2024, పాట్నా: 26-31 జనవరి 2024, ఢిల్లీ: 2-7 ఫిబ్రవరి 2024, కోల్‌కతా: 9-14 ఫిబ్రవరి 2024, పంచకుల: 16-21 ఫిబ్రవరి 2024,

### ప్రో కబడ్డీ లీగ్ 2023 వేదికలు:

ట్రాన్స్‌స్టాడియా అహ్మదాబాద్, శ్రీ కంఠీరవ ఇండోర్ స్టేడియం, బెంగళూరు, పూణేలోని బాలేవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్ హాల్, ఇండోర్ స్టేడియం, చెన్నై, నోయిడా ఇండోర్ స్టేడియం, నోయిడా, ఇండోర్ స్టేడియం, జైపూర్, గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, హైదరాబాద్, పాట్లీపుత్ర ఇండోర్ స్టేడియం, పాట్నా, త్యాగరాజ్ ఇండోర్ స్టేడియం, ఢిల్లీ,

### ప్రో కబడ్డీ లీగ్ 2023 జట్లు:

బెంగాల్ వారియర్స్, బెంగళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ , గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్ పాట్నా పైరేట్స్, పుణేరి పల్టన్, తమిళ్ తలైవాస్, తెలుగు టైటాన్స్, యు ముంబా : యోధాస్రో కబడ్డీ లీగ్ 2023 శనివారం (డిసెంబర్ 02) ప్రారంభం కానుంది. ఫిబ్రవరి నుంచి రెండు నెలల పాటు టోర్నీ కొనసాగనుంది. 21కి ముగుస్తుంది. ప్రొ కబడ్డీ లీగ్‌లో భాగంగా శనివారం (డిసెంబర్ 02) ఉదయం 08:00 గంటలకు గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ టీవీ ఛానెల్‌లు భారతదేశంలో ప్రో కబడ్డీ లీగ్ పదో ఎడిషన్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే హక్కులను కలిగి ఉన్నాయి.

## సౌతాఫ్రికా టూర్‌కు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్



సౌతాఫ్రికా పర్యటనకు టీమిండియా ఎంపిక చేశారు. డిసెంబరు 10 నుంచి జనవరి 7 వరకు ఈ టూర్ జరగనుంది. ఈ టూర్ లో టీమిండియా 3 టీ20లు, 3 వన్డేలు, 2 టెస్టులు ఆడనుంది. అయితే ఈ పర్యటనలో టీ20లు, వన్డే సిరీస్ లకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి బీసీసీఐ రెస్ట్ ఇచ్చింది. అయితే, డిసెంబరు 26 నుంచి జరిగే రెండు టెస్టుల సిరీస్ లో ఆడనున్నట్లు తెలిపింది. ఇక.. టీ20ల్లో టీమిండియాకు సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్ గా నియమించగా.. వన్డేల్లో కెప్టెన్సీని కేఎల్ రాహుల్ కు అప్పగించింది. ఇదిలా ఉంటే.. రజత్ పాటిదార్, సాయి సుదర్శన్ లకు వన్డే జట్టులో తొలిసారి అవకాశం కల్పించారు. మరోవైపు.. టీ20ల్లో రవీంద్ర జడేజాకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఇదిలా ఉంటే.. యువ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్, పేసర్ ముఖేశ్ కుమార్ లను కూడా దక్షిణాఫ్రికా టూర్ కు సెలక్ట్ అయ్యారు. టీ20, వన్డేల్లో రవి బిష్ణోయ్, ముఖేశ్ కుమార్ కు స్థానం లభించింది. కాగా.. సీనియర్ బ్యాట్స్ మెన్ అజింక్యా రహానే, ఛటేశ్వర్ పుజారాలు లేకుండానే టెస్ట్ జట్టును ప్రకటించారు. టీమిండియా వన్డే జట్టు: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పాటిదార్, రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చహల్, ముఖేశ్ కుమార్, అవేష్ ఖాన్, అర్షదీప్ సింగ్, దీపక్ చహర్.

**టెస్టు జట్టు:** రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), శుభ్ మాన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, మహ్మద్ షమీ, ప్రసిద్ధ్ కృష్ణ.

**టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్ మాన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, దీపక్ చహర్.

## తంగలాన్ డబ్బింగ్‌లో మాళవిక బిజీ



మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. తీరిక దొరికిన ప్రతిసారీ అభిమానులతో ముచ్చటిస్తుంటారు. తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్‌లను ఇస్తుంటారు. ప్రస్తుతం ఆమె విక్రమ్ హీరోగా రూపొందుతోన్న 'తంగలాన్'లో నటిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన టీజర్‌లో మాళవిక తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి అప్‌డేట్‌ను ఇస్తూ మాళవిక చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. 'వైవిధ్యమైన కథతో రూపొందుతున్న సినిమా ఇది. చిత్రీకరణ పూర్తయింది. ఇటీవల డబ్బింగ్ పనులు మొదలయ్యాయి. సినిమా మేకింగ్‌లో నాకు అన్నిటికంటే కష్టమైన పని డబ్బింగ్ చెప్పడం. నేను ఈ సినిమాకు డబ్బింగ్ చెప్పేటప్పుడు ఎవరైనా వచ్చి నాచేయి పట్టుకుని ధైర్యానిస్తారా?' అంటూ సరదాగా పోస్ట్ పెట్టారు. ఇలాంటి పోస్ట్ పెడితే నెటిజన్లు ఊరుకుంటారా? 'నేను రెడీ అంటే నేను రెడీ.. డబ్బింగ్ థియేటర్‌లో నీ పక్కనే కూర్చుని ధైర్యం చెబుతా' అంటూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. 'తంగలాన్' చిత్రం పా.రంజిత్ దర్శకత్వంలో రూపొందుతోంది. కర్ణాటక, కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లోని కార్మికుల జీవితాల చుట్టూ జరిగే వాస్తవిక ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కుతున్నారు. ఇందులో విక్రమ్ ఓ తండాకు చెందిన వ్యక్తిగా కనిపించనున్నారు. భారతీయ, విదేశీ భాషల్లో 2డీ, 3డీలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 2024 జనవరి 26న ప్రేక్షకుల ముందుకొస్తుంది సినిమా.

## అటు ఎంపిక.. ఇటు రిటైర్మెంట్!



వెస్టిండీస్ కీపర్ షేన్ డౌరిచ్ అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. త్వరలో ఇంగ్లండ్‌తో జరుగనున్న వన్డే సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో 32 ఏళ్ల డౌరిచ్‌కు చోటు లభించినప్పటికీ.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. తన రిటైర్మెంట్ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపాడు. దాంతో ఇంగ్లండ్ సిరీస్ ఆడకుండానే.. డౌరిచ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. డౌరిచ్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయం పట్ల విండీస్ క్రికెట్ బోర్డు (సీడబ్ల్యుఐ) ఆశ్చర్యం వ్యక్తం చేసింది. 2015లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన షేన్ డౌరిచ్.. విండీస్ తరఫున 35 టెస్ట్‌లు, ఓ వన్డే ఆడాడు. టెస్ట్‌ల్లో 1570 పరుగులు చేయగా.. అందులో 3 సెంచరీలు, 9 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. శ్రీలంకపై 125 నాటౌట్ అతడి అత్యుత్తమం. ఒక వన్డేలో (2019లో బంగ్లాదేశ్‌పై) 6 రన్స్ చేశాడు. వికెట్ కీపర్‌గా డౌరిచ్ 91 మందిని ఔట్ (85 క్యాచ్‌లు, 5 స్టంపింగ్‌లు) చేయడంలో భాగమయ్యాడు. డిసెంబర్ 2020లో న్యూజిలాండ్‌పై వెస్టిండీస్ తరఫున చివరగా ఆడాడు. నాలుగు సంవత్సరాల తర్వాత జాతీయ జట్టులో చోటు వస్తే.. ఆడాల్సింది పోయి రిటైర్మెంట్ ప్రకటించడం ఏంటని? అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 32 ఏళ్లకే రిటైర్మెంట్ ఏంటని అభిమానులతో సహా మాజీలు సైతం ప్రశ్నిస్తున్నారు. షేన్ డౌరిచ్ రిటైరయ్యాడని, ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ జట్టు నుంచి అతడు వైదొలిగినట్లు సీడబ్ల్యుఐ ప్రకటించింది. 3 వన్డేలు, 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు డిసెంబర్ 3 నుంచి కరీబియన్ దీవుల్లో పర్యటించనుంది.

## టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించిన ఉగాండా



వచ్చే ఏడాది జూన్‌లో జరగనున్న టీ20 ప్రపంచ కప్ కోసం క్వాలిఫైయింగ్ రౌండ్ మ్యాచ్‌లు హోరాహోరీగా జరుగుతున్నాయి. తాజాగా ఈ టోర్నీలో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయం సాధించిన ఉగాండా ఐసీసీ ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. తద్వారా ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో ఆడనున్న ఐదో ఆఫ్రికన్ దేశంగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే కేవలం 65 పరుగులకే ఆలౌటైంది. అల్పేష్ రంజానీ, దినేష్ నక్రానీ, హెన్రీ సెనియోండో, బ్రియాన్ మసాబా తలో రెండు వికెట్లు తీశారు. జింబాబ్వేపై ఉగాండా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. నమీబియా, ఉగాండా జట్ల చేతులో ఓడిపోయిన జింబాబ్వే టీ20 ప్రపంచకప్ నుంచి నిష్క్రమించింది. జింబాబ్వే 2019 ప్రపంచకప్, 2023 ప్రపంచకప్‌కు లకు కూడా అర్హత సాధించలేకపోయింది. న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, స్కాట్లాండ్, పపువా న్యూ గినియా, కెనడా, నేపాల్, ఒమన్, నమీబియా, ఉగాండా జట్లు ఇప్పటివరకు టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించాయి. ఈ టోర్నీ ప్రారంభంలో, ఐదు జట్లతో కూడిన నాలుగు గ్రూపులు మొదటి రౌండ్‌లో తలపడతాయి. ఒక్కో గ్రూప్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ 8కి చేరుకుంటాయి. అక్కడ నుంచి మళ్లీ సూపర్ 8 ముగింపులో మొదటి నాలుగు జట్లు సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఇక 2024 టీ20 ప్రపంచకప్ కోసం ఆఫ్రికా జోన్ క్వాలిఫయర్ మ్యాచ్‌లు 7 జట్ల మధ్య జరుగుతున్నాయి.


prajamantalau daily pages (01-12)_times of varha main (13-2).qxd 12/2/2023 12:41 AM Page 7



## దిల్ రాజు ఇంట పెళ్లిబాజాలు

నిర్మాత దిల్ రాజు ఇంట త్వరలోనే పెళ్లిబాజాలు మోగనున్నాయి. ఆయన సోదరుడు, నిర్మాత శిరీష్ తనయుడు హీరో ఆశిష్ రెడ్డి ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఆంధ్రప్రదేశకు చెందిన అద్వీత రెడ్డి అనే అమ్మాయిని ఆయన వివాహం చేసుకోనున్నారు. గురువారం వీరి నిశ్చితార్థ వేడుక జరిగింది. ఇరు కుటుంబాలు, కొద్దిమంది అతిథులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. అద్వీత తండ్రి వ్యాపారవేత్త అని తెలుస్తోంది. వీరిద్దరి వివాహాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎ÷–లాన్ చేశారని సన్నిహిత వర్గాల నుంచి సమాచారం. ఆశిష్ 'రౌడీబాయ్స్' సినిమాతో హీరోగా టాలీవుడ్‌కి పరిచయం అయ్యాడు. ప్రస్తుతం మరో రెండు చిత్రాలతో బిజీగా ఉన్నారు. విశాల్ కాశీ దర్శకత్వంలో నటిస్తున్న 'సెల్ఫిష్' త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో 'లవ్‌టుడే' ఫేమ్ ఇవానా కథానాయికగా కనిపించనుంది.

## దక్షిణాది అలనాటి నటి సుబ్బలక్ష్మి కన్నుమూత



దక్షిణాది చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. సీనియర్ నటి ఆర్ సుబ్బలక్ష్మి (87) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కొచ్చిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె మనవరాలు సౌభాగ్య సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'నా బలం, మా అమ్మమ్మను నేను కోల్పోయాను' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఆమెకు ఇద్దరు అమ్మాయిలు,, ఒక కుమారుడు ఉన్నారు. సుబ్బలక్ష్మి తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషలతోపాటు సంస్కృతంలో కూడా ఓ సినిమా చేశారు. తెలుగులో వేణు తొట్టెంపూడి నటించిన 'కళ్యాణ రాముడు' సినిమాలో బామ్మ పాత్రలో కనిపించారు, నాగచైతన్య 'ఏ మాయ చేసావె'లో సమంతకు అమ్మమ్మగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. చివరిగా 'బీస్ట్' సినిమాలో సుబ్బలక్ష్మి కనిపించారు. ఏక్ దీవానా తా, దిల్ బేచారా చిత్రాలతో బాలీవుడ్ ప్రేక్షకుల్ని పలకరించారు. మొత్తం మీద 70కు పైగా చిత్రాల్లో నటించారు. సినిమాల్లోనే కాకుండా బుల్లితెరపై కూడా ఆమె సందడి చేశారు. ఎన్నో సీరియళ్లలో నటించి ఆకట్టుకున్నారు. సినీ పరిశ్రమలోకి రాకముందు జవహర్ బాలభవన్‌లో సంగీత, నాట్య శిక్షకురాలిగా పనిచేశారు. 1951లో ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగం చేశారు. సౌత ఇండియా నుంచి ఆల్ ఇండియా రేడియోలో పనిచేసిన తొలి లేడీ కంపోజర్‌గా సుబ్బలక్ష్మి రికార్డు సృష్టించారు. అంతే కాకుండా డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా పేరు తెచ్చుకున్నారు. సుబ్బలక్ష్మి మరణవార్త తెలుసుకుని ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

## గాజాలో మళ్లీ యుద్ధం మొదలైంది!!

**ముగిసిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం గడువు**

**ఇజ్రాయెల్-హమాస్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణం**



**గాజా,డిసెంబర్1:** ఇజ్రాయెల్–హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగియటం వల్ల శుక్రవారం ఉదయం గాజాలో మళ్లీ యుద్ధం మొదలైంది. హమాస్‌ను నిర్మూలించాలన్న తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు.. దాడులు పునరుద్ధరిస్తామన్న ప్రకటించిన ఇజ్రాయెల్ ఉదయం 7గంటలకు కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసిన అరగంట తర్వాత దాడులు ప్రారంభించినట్లు ప్రకటించింది. గాజా స్ట్రిప్‌లోని హమాస్ స్థావరాలపై యుద్ధ విమానాలతో దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ మిలిటరీ తెలిపింది. ఖాన్ యూనిస్ పట్టణానికి తూర్పున ఉన్న అబాసాన్ కమ్యూనిటీసహా దక్షిణ గాజాపై వైమానిక దాడులు జరిగినట్లు.. హమాస్ అంతర్గత మంత్రిత్వశాఖ తెలిపింది. గాజా నగరానికి వాయవ్యంగా ఉన్న ఓ నివాసంపై కూడా దాడి జరిగినట్లు పేర్కొంది.కాల్పుల విరమణ ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించినట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. ఒప్పందం సమయంలోనే గాజా నుంచి రాకెట్ దాడులు జరిగాయని పేర్కొంది. ఉత్తర గాజాలోని పలు ప్రాంతాల్లో బాంబు పేలుళ్లు, కాల్పుల చప్పుళ్లు వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా.. జెరూసలెంలో గురువారం ఉదయం ఉగ్రదాడి జరిగింది. ఇద్దరు పాలస్తీనా సాయుధులు బస్టాప్‌లో ఉన్న వారిపై కాల్పులు జరపటం వల్ల ముగ్గురు మృతి చెందగా.. మరో ఆరుగురు గాయపడ్డారు. మరోవైపు.. కాల్పుల విరమణ చివరి రోజు తమ వద్ద ఉన్నబందీల్లో మరో 8 మందిని హమాస్ వదిలిపెట్టగా అందుకు బదులుగా ఇజ్రాయెల్ 30 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. తెల్లవారుజామున గాజాస్ట్రిప్ చేరుకున్న పాలస్తీనా ఖైదీలకు.. స్థానికులు, వారి కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. హమాస్ జెండాలను పట్టుకొని నినాదాలు చేశారు. గత నెల 24న ఇరువర్గాల మధ్య కుదిరిన వారం రోజుల కాల్పుల విరమణ ఒప్పందం సందర్భంగా హమాస్ వంద మందికిపైగా బందీలను వదిలి పెట్టగా.. ఇజ్రాయెల్ 240 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన మెరుపుదాడిలో 1200 మంది పౌరులు చనిపోయారు. హమాస్ మిలిటెంట్లు మరో 240 మందిని బందీలుగా పెట్టుకున్నారు. అందుకు ప్రతీకారంగా గాజా పట్టీపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక, భూతల దాడుల్లో 15వేల మంది చనిపోయారు. అందులో అత్యధికులు పౌరులే ఉన్నారు.



# యానిమల్‌లో హింసపాళ్లు మరీ ఎక్కువే

**ప్రేక్షకులను పిచ్చెక్కించేలా సీన్స్**




'యానిమల్' సినిమా తండ్రి కొడుకుల మధ్య వున్న అనుబంధం, భావోద్వేగాల మధ్య నడుమ సాగే ఒక కథ. కానీ దర్శకుడు సందీప్ ఈ కథని చాలా హింసాత్మకంగా, కర్స్ పదాలతో కొంచెం సాగదీసినట్టుగా చెప్పాడు. రణబీర్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచాడు అలాగే రష్మిక మందన్న కూడా. రణబీర్ అభిమానులకి ఈ సినిమా నచ్చే అవకాశం వుంది, కుటుంబంతో చూడటంలో కొంచెం ఇబ్బంది పడతారు. తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ తో 'యానిమల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మునుపెన్నడూ లేనంత విధంగా ఈ సినిమాని తెలుగులో చాలా ఎక్కువగా ప్రచారం చేశారు. అందుకే ఈ సినిమాకి అదిరిపోయే అడ్వాన్స్ బుకింగ్స్ వచ్చాయి. రష్మిక మందన్న ఇందులో కథానాయకురాలు, అనిల్ కపూర్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు. కరన్ విజయ్ సింగ్ (రణబీర్ కపూర్) కి తండ్రి బలబీర్ సింగ్ (అనిల్ కపూర్) అంటే చిన్నప్పటి నుంచి చాలా ఇష్టం. తండ్రి పుట్టినరోజు నాడు తండ్రికి శుభాకాంక్షలు చెప్పడానికి స్కూల్ నుండి ఇంటికి వచ్చి తండ్రి కోసం ఇల్లు, ఫ్యాక్టరీ అంతా తిరుగుతాడు కానీ, తండ్రి వ్యాపారవేత్త కావటంతో కుమారుడికి సమయం కేటాయించ లేకపోతాడు. అక్కడ నుండి విజయ్ జీవితం మొదలవుతుంది, ఇక కుటుంబంని తనే చూసుకోవాలని అనుకుంటాడు. అందుకే కాలేజీలో తన సిస్టర్ ని ఎవడో చెయ్యి పట్టుకున్నాడు అని తెలిసి కాలేజీకి గన్ పట్టుకెళ్లి బెదిరించి వాళ్ళందరినీ కొడతాడు. కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపద వచ్చినా, విజయ్ ఎంతటి దూరం అయినా వెళతాడు. తండ్రి కొడుకు ప్రవర్తన చూసి వాడు పెద్ద క్రిమినల్ అని, ఎలా తయారవుతాడో అని ఇంటి నుండి వెళ్లిపొమ్మంటాడు. గీతాంజలి (రష్మిక మందన్న) అనే అమ్మాయిని పెళ్లి చేసుకొని ఇద్దరు పిల్లలతో అమెరికాలో ఉన్న విజయ్ తండ్రి మీద ఎవరో మర్డర్ చెయ్యడానికి ప్రయత్నించారని ఇండియా వచ్చాడు? అప్పుడు విజయ్ ఏమి చేసాడు, ఎలా తండ్రిని కాపాడుకున్నాడు? బాబీ డియోల్ కి విజయ్ కి ఏంటి వైరం? తండ్రి బలబీర్ మీద ఎవరు దాడి చేశారు? ఇవన్నీ తెలుసుకోవాలంటే 'యానిమాల్' చూడాల్సిందే.

దర్శకుడు సందీప్ రెడ్డి ఇంతకు ముందు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా 'అర్జున్ రెడ్డి' చేసాడు. అదే సినిమాని హిందీలో రీమేక్ చేసాడు. రెండూ ఘన విజయం సాధించాయి. ఇప్పుడు ఈ 'యానిమల్' మూడో సినిమా, చెప్పాలంటే రెండో సినిమా, ఎందుకంటే రెండో సినిమా రీమేక్. సందీప్ తనదైన శైలి ఎంచుకున్నాడు కథలు చెప్పడానికి, అందులో హింస ఉంటుంది, కర్స్ పదాలు ఉంటాయి, అవి కొందరికి నచ్చుతాయి, కొందరికి నచ్చవు. కానీ అతను ఏమి చెప్పాలనుకున్నాడో అది మొహమాటం లేకుండా చెపుతున్నాడు. అందుకే అతని సినిమాలు కుటుంబంతో చూడటానికి ఎబ్బెట్టుగా ఉంటుంది. ముఖ్యంగా ఈ 'యానిమల్' సినిమాలో రెండో సగంలో రష్మిక, రణబీర్ మధ్య వచ్చే సన్నివేశాలు అలాంటివి. తండ్రిని చంపడానికి కొందరు ప్రయత్నిస్తారు, తండ్రిని కాపాడుకోవడానికి ఎంతమందిని అయినా చంపడానికి, లేదా చనిపోవడానికి సిద్ధం అవుతాడు కొడుకు. సొంత బావ అని కూడా చూడడు, అతన్ని వదలడు. తండ్రి కోసం ఏదైనా చేస్తాడు. కథ అంత సింపుల్. ప్రతి సన్నివేశంలో ఒక ఇంటెన్సిటీ ఉంటుంది, భయానక దృశ్యాలు ఉంటాయి, అలాగే చాలా ఆసక్తి ఉంటుంది. అది కొందరికి నచ్చదేమో, కానీ సందీప్ అలానే చెప్పాలనుకున్నాడు. క్లైమాక్స్ లో బాబీ డియోల్ ని చంపే దృశ్యం చూసి ప్రేక్షకులు అందరూ ఒక్కసారిగా మొహం పక్కకి తిప్పుకున్నారు, ఎందుకంటే అంత హింస చూడలేక. దీనికి సీక్వెల్ వుంది అని చెప్పే సన్నివేశం కూడా హింసాత్మకమే. అలాగే రణబీర్, అనిల్ కపూర్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా భావోద్వేగాలతో ఉంటాయి. కుటుంబం, తల్లి పడే బాధ, ఇవన్నీ బాగానే చూపిస్తాడు కానీ, హింస, శృంగారం పాళ్ళు మరీ ఎక్కువయిపోయాయి.

## బచ్చులమల్లిలో అల్లరి నరేశ్




**లాంచం చేసిన నిర్వాహకులు**



టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు దివంగత ఈవీవీ సత్యనారాయణ తనయుడిగా ఎంట్రీ ఇచ్చి సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు హీరో అల్లరి నరేష్. తొలి ప్రయత్నంలోనే 'అల్లరి'తో హిట్ కొట్టి.. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్నారు. అయితే కొంతకాలంగా ఆయన సీరియస్ కథలపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో 'నాంది', 'ఉగ్రం', 'ఇట్లు మారేడుమిల్లి' చిత్రాలు చేశారు. ఇప్పుడు 'సోలో బ్రతుకే సో బెటరు' ఫేం సుబ్బు దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. 'బచ్చల మల్లి' అనే టైటిల్‌తో రానున్న ఈ సినిమా కూడా సీరియస్ బ్యాక్‌డ్రాప్‌లోనే ఉంటుండగా.. తుని ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అఫీషియల్‌గా లాంఛ్ అయ్యింది. ఈ వేడుకకు అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా వచ్చి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. అనంతరం ఈ వేడుకలో టాలీవుడ్ దర్శకులు మారుతి, బుచ్చిబాబు సనా దర్శకుడికి స్క్రిప్ట్ అందజేశారు. ఇక అల్లరి నరేశ్‌కి ఇది 62వ చిత్రం. ఈ సినిమా కథ 1990 నేపథ్యంలో ఉండబోతుంది. రావు రమేశ్, హరితేజ, ప్రవీణ్ తదితరులు నటిస్తున్న ఈ సినిమాను హాస్యా మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చనున్నాడు. ఇందులో నరేష్ కి జోడీగా అమృత అయ్యర్ కనిపించనుంది

# ఉద్గారాల తీవ్రత 45 శాతం తగ్గాలి



**శిలాజయేతర ఇంధనం వాటాను 50 శాతానికి పెంచుతాం**

**ఆదే లక్ష్యంగా భారతదేశం పనిచేస్తుంది**

**కాప్-28 సదస్సులో ప్రధాని మోదీ**

**పలు దేశాధినేతలతో మోదీ మర్యాదపూర్వక భేటీ!**

**దుబాయి, డిసెంబర్1:** ఉద్గారాల తీవ్రతను 45 శాతం తగ్గించడమే భారతదేశ లక్ష్యమని ప్రధాని మోదీ తెలిపారు. భారత్‌లో శిలాజయేతర ఇంధనం వాటాను 50 శాతానికి పెంచాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. 2028లో భారత్‌లో కాప్–33 సదస్సును నిర్వహించాలని మోదీ ప్రతిపాదించారు. 2028లో భారత్‌లో కాప్–33 సదస్సును నిర్వహించాలని ప్రతిపాదించారు ప్రధాని నరేంద్ర మోదీ. దుబాయిలో జరుగుతున్న ప్రపంచ వాతావరణ సదస్సు (కాప్–28 సదస్సు)లో ప్రధాని మోదీ ప్రారంభ ప్రసంగం చేశారు. 2030 నాటికి ఉద్గారాల తీవ్రతను 45 శాతం తగ్గించడమే భారతదేశ లక్ష్యమని ఆయన తెలిపారు. శిలాజయేతర ఇంధనం వాటాను 50 శాతానికి పెంచాలని భారత్ నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు మోదీ. 2070 నాటికి నికర సున్నా లక్ష్యం దిశగా ముందుకు వెళ్తామని ప్రధాని చెప్పారు. వాతావరణ మార్పుల విషయంలో ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్‌కు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంపన్న దేశాలు సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత్ నేడు ప్రపంచం ముందు జీవావరణ శాస్త్రం, ఆర్థిక వ్యవస్థ మధ్య సమతుల్యతకు అద్భుతమైన ఉదాహరణను అందించింది. ప్రపంచంలోని 17శాతం జనాభాకు భారత్ నిలయంగా ఉన్నప్పటికీ, కర్బన ఉద్గారాల విడుదలలో 4 శాతం కంటే తక్కువగా ఉంది. ఎండీసి లక్ష్యాలను చేరుకునే మార్గంలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశం ఒకటని అన్నారు. మరోవైపు, ప్రధాని మోదీ అరుదైన గౌరవాన్ని పొందారు. కాప్ 28 సదస్సులో ప్రారంభ ప్రసంగం చేశారు. కాప్ సదస్సు అధ్యక్షుడు సుల్తాన్ అల్ జాబ్, కార్యనిర్వాహక కార్యదర్శి స్టైమన్ స్టెయిల్‌తో కలిసి ప్రారంభ ప్లీనరీలో పాల్గొన్న ఏకైక దేశాధినేత మోదీనే. ప్రపంచ వాతావరణ సదస్సుకు హాజరైన ప్రధాని మోదీ.. పలు దేశాల అధినేతలను మర్యాదపూర్వకంగా పలకరించారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో మోదీ సంభాషించారు. భారత్?– బ్రిటన్? స్నేహం రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడుతుందని మోదీ ట్వీట్ చేశారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఖలీఫాతో మోదీ మాట్లాడారు. బహ్రెయిన్‌తో బలమైన, శాశ్వతమైన సంబంధాలను భారత్ ఎంతో విలువైనదిగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. ఉజ్బెకిస్తాన్, తజికిస్తాన్ అధ్యక్షులతోనూ ప్రధాని సంభాషించారు. ఇజ్రాయెల్ ప్రెసిడెంట్ ఐజాక్ హెర్జోగ్‌తో మోదీ సమావేశమయ్యారు. అంతకుముందు యూఏఈ ఉపాధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్‌తో సరదాగా మాట్లాడారు. నెదర్లాండ్స్ ప్రధాని మార్క్ రూట్టేతోనూ మోదీ భేటీ అయ్యారు. పలు దేశాధినేతలను పలకరించిన చిత్రాలను ప్రధాని ట్వీట్ చేశారు. కాప్ –28 సమావేశానికి ముందు వివిధ దేశాల అధ్యక్షులు, ప్రధానులు ఫ్యామిలీ ఫొటో దిగారు. నవంబర్ 30న యూఏఈ అధ్యక్షతన దుబాయిలో ప్రారంభమైన కాప్–28 సమావేశాలు ఈనెల 12వ తేదీ వరకు జరగనున్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com